# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 324, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 05 - ఫిబ్రవరి - 2025


## ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్



- నాలుగోసారి దేశ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు
- వికసిత్ భారత్ సాధనే మా లక్ష్యం.
- రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది.
- 10ఏళ్లలో 25కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారు

## కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ



ఇటీవల కన్నుమూసిన కేసీఆర్ సోదరి సకలమ్మ

కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపిన మోదీ

ఆమె మరణ వార్తతో దిగ్భ్రాంతి చెందానన్న ప్రధాని

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. కేసీఆర్ కు లేఖ రాశారు. అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. మిగతా..2లో

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు..?
# ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

- ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి
- మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు.
- త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది
- కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు




న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎల్లుండి 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మిగతా..2లో

## అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్



2

అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం

అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న

వారిని పంపేందుకు ముహూర్తం కోసం చూస్తున్నారా? అంటూ వ్యాఖ్యలు

## ట్రేడ్ వార్: ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా



2

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్

వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణ

చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం పెంపు

అమెరికా ఉత్పత్తులపై 15 శాతం సుంకం పెంచిన చైనా

## ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం.. ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?



2

న్యూఢిల్లీ : అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటింటనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మిగతా..2లో

# బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు

- రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి
- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి



హైదరాబాద్ :తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం కొనసాగుతోంది.

## వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్

2వ



తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న భేటీ

విజయసాయి అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం

నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన జగన్

## మీరు ఇంకెప్పుడు సిద్ధమవుతారు? : సభ వాయిదా వేయడంపై హరీశ్ రావు ఆగ్రహం



2

- రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటని నిలదీత
- మొన్న ప్రతిపక్షంలో ఉన్నా.. ఈరోజు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదని విమర్శ
- సభను వాయిదా వేసి నిబంధనలు తుంగలో తొక్కారన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

## టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధం : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి

2



పోలవరం విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందన్న మిథున్ రెడ్డి

ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారని విమర్శ

రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామని వ్యాఖ్య

# మరో జగన్ ఐడియాకు కూటమి చెక్? బీజేపీ అండతో అమల్లోకి..!

- కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి
- అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానులు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు
- ప్రయత్నాలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పక్కాగా పావులు కదుపుతోంది
- మరో వైసీపీ గుర్తు చెరిగిపోయినట్లే అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు
- గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ తిరగతోడి వాటి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు



ఏపీలో కూటమి ప్రభుత్వం గత వైసీపీ తాలూకు గుర్తులన్నీ వరుసగా చెరిపేస్తోంది. అలాగే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ తిరగతోడి వాటి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వేగంగా పావులు కదుపుతోంది.

## సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

2వ



- రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్న సభ
- కులగణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నామన్న రేవంత్ రెడ్డి

# ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంలో పసలేదంటేంటూ సోనియా, అందుకు వంత పాడిన రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ లోక్‌సభలో పరోక్షంగా స్పందించారు. లోక్‌సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు మోదీ ప్రసంగిస్తూ.. కొంతమంది నేతలు పేదలతో ఫొటో సెషన్ చేస్తారు. సభలో అదే పేదల గురించి మాట్లాడితే ఆ నేతలే ఫేస్‌ని విసుగ్గా పెడతారంటూ..కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. నాలుగోసారి దేశ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. నాలుగో సారి దేశ ప్రజలు నన్ను ఆశీర్వదించారు. వికసిత్ భారత్ మా లక్ష్యం. 10ఏళ్లలో 25కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారు. వికసిత్ భారత్ సాధనే మా లక్ష్యం. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. ప్రజల సొమ్మును ప్రజలకే ఉపయోగిస్తాం. ప్రజల కష్టాలు తెలిసిన వారికే అభివృద్ధి సాధ్యమవుతుంది. నాలుగు కోట్ల మందికి పక్కా ఇళ్లు నిర్మించాం. 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. ఐదేళ్లలో 12 కోట్ల మందికి మంచినీటి సౌకర్యం కల్పించాం. మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో మేం ఏ ఒక్క తప్పుడు హామీ ఇవ్వలేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్ని నెరవేర్చలేదని మండిపడ్డారు. కొందరు శీష్‌మహల్ కోసం అవినీతి చేస్తారు.ఇప్పుడు నగదు బదిలీద్వారా ప్రజలకు నేరుగా నగదు అందుతుంది.మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యం. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ స్లోగన్లు మాత్రమే ఇచ్చేవి. మేం 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేంశాం. రాష్ట్ర ప్రసంగం కొంతమందికి బోర్‌గా అనిపించింది. బీజేపీ పాలనలో ఎలాంటి స్కాం జరగలేదు. మా హయాంలో దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నాం. గతంలో స్కాంలు గురించి వినేవాళ్లం. కానీ ఇప్పుడు స్కాంలు లేవు. కేవలం అభివృద్ధి గురించి మాట్లాడుకుటుంటున్నాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ మారుతోంది. కొన్ని పార్టీలు ఎన్నికల వేళ హామీలు ఇస్తున్నాయి. తప్పుడు హామీలు ఇచ్చి యువతను మోసం చేస్తోంది. ప్రలోభాలకు గురిచేస్తోంది. అందుకే హర్యానాలో బీజేపీని మూడోసారి గెలిపించారు. ఎన్నికల్లో బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీల్ని తప్పకుండా నెరవేర్చుంతుంది. రాజ్యంగం అంటే బీజేపీకి ప్రాణం. రాజ్యంగం విలువలకు ప్రాధాన్యం ఇస్తుంది.కొందరు నేతలు లగ్జరీగా ఉండాలని అనుకుంటారు. ఖరీదైన షవర్లు, బాత్‌టబ్‌లు కొనుగోలు చేస్తారు. అలాంటి వారికి పేదల గరించి ఏం తెలుస్తోంది. కొంతమందికి బంగ్లాలు కొనుగోలు చేయడంపైనే ఫోకస్ చేస్తారు. మేం ఇంటింటికి నల్లాలు ఇచ్చే దానిపై ఫోకస్ పెట్టాం" అని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తాయని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్

న్యూఢిల్లీ :అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా రోజుల తరబడి అక్రమ వలసదారులను పోషించలేం కదా అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ వలసదారులను ఎప్పుడు పంపిస్తారు? అందుకేమైనా మంచి ముహూర్తం కోసం చూస్తున్నారా? అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఎంతమందిని స్వదేశాలకు పంపించారో నివేదిక ఇవ్వాలని కోరింది. కాగా, అక్రమ వలసదారుల చిరునామాలు తెలియవని అసోం ప్రభుత్వం అఫిడవిట్ లో పేర్కొనడంపై సుప్రీంకోర్టు స్పందించింది. వారిని వారి సొంత దేశాల రాజధాని నగరాలకు పంపించేయాలని స్పష్టం చేసింది.

# ట్రేడ్ వార్: ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రావడంతోనే వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణకు పూనుకున్నారు. పలు దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ ముఖ్యంగా చైనాపైనా ఫోకస్ చేశారు. చైనా నుంచి అమెరికాకు వచ్చే అన్ని రకాల ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధించారు. తద్వారా డ్రాగన్ కంట్రీతో వాణిజ్య యుద్ధానికి మరోసారి తెరలేపారు. దీనిపై చైనా కూడా దీటుగా స్పందించింది. అమెరికా నుంచి తమ దేశానికి వచ్చే బొగ్గు, ద్రవరూప సహజ వాయువులపై 15 శాతం సుంకం విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతేకాకుండా, అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ పైనా చైనా విచారణకు ఆదేశించింది. దీనిపై చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. టారిఫ్ లు పెంచుతూ అమెరికా తీసుకుంటున్న ఏక పక్ష నిర్ణయాలు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇలాంటి నిర్ణయాలు అమెరికా సమస్యలను పరిష్కరించలేవని... ఇటువంటి వైఖరి చైనా-అమెరికా మధ్య సాధారణ ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలహీనపరుస్తుందని వివరించింది.

# ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం.. ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?

మొదటి పేజి తరువాయి

మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ. మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది. అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్- మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

# వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్



అమరావతి : తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో... పలు చోట్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరుగుతున్న తీరుపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కార్యకర్తలతో జగనన్న కార్యక్రమంపై కూడా చర్చించే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అంశంపై కూడా చర్చించనున్నట్టు తెలుస్తోంది. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఇటీవలే జగన్ లండన్ పర్యటన ముగించుకుని బెంగళూరుకు చేరుకున్నారు. నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి ఏపీకి వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

# బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. కుల-సర్వే 2024 నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందన్నారు. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని అన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదని, అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని, ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు.

గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు.

గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# మరో జగన్ ఐడియాకు కూటమి చెక్?బీజేపీ అండతో అమల్లోకి..!

మొదటి పేజి తరువాయి



ఇందులో భాగంగా తాజాగా ఓ కీలక అంశంలో వేగంగా నిర్ణయాలు జరిగిపోతున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది చివరి లోపే ఆ ఐడియా అమల్లోకి రానుంది. అదే జరిగితే మరో వైసీపీ గుర్తు చెరిగిపోయినట్లే అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానులు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా విశాఖలో కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో శాసన రాజధాని, కర్నూల్లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించింది. వీటిలో ఏ ఒక్కటీ అమలు కాకుండానే ప్రభుత్వం మారిపోయింది. దీంతో ఇప్పుడు ఆ ప్రయత్నాలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పక్కాగా పావులు కదుపుతోంది. మూడు రాజధానుల్లో న్యాయ రాజధానిగా వైసీపీ ప్రభుత్వం ఎంచుకున్న కర్నూల్లో హైకోర్టు బెంచ్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా భవనాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇప్పటికే అధికారులు ఆ పనిలో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 6న హైకోర్టు న్యాయమూర్తుల బృందం కర్నూలు వెళ్లి ఈ భవనాలు, సదుపాయాల పరిశీలన చేయబోతోంది. అనంతరం ఏపీ ప్రభుత్వం, హైకోర్టు కలిసి ఈ ప్రతిపాదన సుప్రీంకోర్టు ముందు పెట్టి ఆమోదం తీసుకుంటాయి. అనంతరం కేంద్రం దీనిపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవన్నీ అనుకొన్నవి అనుకున్నట్లు జరగడంలో ఎలాంటి ఇబ్బందులూ లేవు. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అలాగే కర్నూల్లో హైకోర్టు బెంచ్ కు బీజేపీ కూడా అంగీకరించింది. దీంతో హైకోర్టు, సుప్రీంకోర్టు సహకారంతో కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కావడం ఖాయం. అయితే కార్యనిర్వాహక పరంగా చేపట్టాల్సిన చర్యల వల్ల ఈ ఏడాది చివరి నాటికి ఈ ఐడియా కార్యరూపం దాల్చబోతోంది. అదే జరిగితే జగన్ న్యాయ రాజధానికి శాశ్వతంగా చెక్ పడినట్లే.

# టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధం: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి

అమరావతి : పోలవరం ప్రాజెక్ట్ విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. అవసరమైతే పార్టీలకు అతీతంగా ఎంపీలతో కలిసి లోక్ సభలో పోరాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ కెపాసిటీని తగ్గించవద్దని మిథున్ రెడ్డి కోరారు. ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీలని... ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్ట్ ని డిజైన్ చేశారని తెలిపారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారని.... దీనివల్ల ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీల నుంచి 115 టీఎంసీలకు పడిపోయిందని చెప్పారు. కేవలం 3.20 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ అన్యాయాన్ని ఎదిరించేందుకు టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. కెపాసిటీ తగ్గిస్తే బనకచర్లకు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. మార్గదర్శి సంస్థ రూ. 2,600 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని చెప్పారు. మార్గదర్శి కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమంగా ఇంగ్లీష్ మీడియంను రద్దు చేస్తున్నారని విమర్శించారు.

# మీరు ఇంకెప్పుడు సిద్ధమవుతారు? : సభ వాయిదా వేయడంపై హరీశ్ రావు ఆగ్రహం



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిద్ధంగా లేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చినా ఇంకా సిద్ధం కాలేక పోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈరోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది.మంత్రి మండలి సమావేశం కొనసాగుతుండటంతో సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు సభాపతిని కోరారు. మినిట్స్ తయారీకి సమయం పడుతుందని ఆయన తెలిపారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. సభను వాయిదా వేయడంపై హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటి? కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతోందని, సబ్జెక్ట్ నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు కోరడం హాస్యాస్పదం" అని ఆయన పేర్కొన్నారు. "నాడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, నేడు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, ఇంకెప్పుడు ప్రిపేర్ అవుతారు?" అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు.

### ఒక్క నిమిషంలోనే వాయిదా వేయడమేమిటి?: తలసాని

సభను ఒకే నిమిషంలో వాయిదా వేయడం ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సభను వాయిదా వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమావేశాన్ని వాయిదా వేసి శాసన సభ నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ యథాతథంగా అమలు చేయడం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అడిగిన వెంటనే స్పీకర్ సభను వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ప్రాధాన్యత గల అంశాలపై నాలుగు రోజుల పాటు చర్చ పెట్టకుండా ఒక్కరోజులోనే ముగించాలనుకోవడం సరికాదన్నారు. ఇలాంటి బాధ్యతారాహిత్య, కుట్రపూరిత ప్రభుత్వాన్ని తాను గతంలో చూడలేదన్నారు. కాంగ్రెస్ నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో తమకు అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. అనుమానాలను నివృత్తి చేసేందుకు నాలుగు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన తప్పుగా ఉందని చెబుతున్నామని, సరిగ్గానే చేశామని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు అన్యాయం జరిగితే అతిపెద్ద ఉద్యమం వస్తుందని హెచ్చరించారు.

# సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

హైదరాబాద్ : సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాలులో సుమారు రెండు గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. మంత్రివర్గం ఆమోదం తెలిపిన నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని అన్నారు. పకడ్బందీగా సర్వే నిర్వహించి సమాచారం సేకరించామని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయాల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గనిర్దేశనం చేస్తుందని ఆయన అన్నారు. దీనితో, కులగణనపై ప్రధానమంత్రిపై ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు..? ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

మొదటి పేజి తరువాయి




మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రియాంకాగాంధీ రోడ్‌షో నిర్వహించారు. ఆప్, బీజేపీ పార్టీల ప్రచారంతో పోలిస్తే కాంగ్రెస్ కాస్త వెనుకబడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ చాలా ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ కూడా బీజేపీ అభ్యర్థుల తరపున సుడిగాలి ప్రచారం చేశారు. ఎన్డీఏ పార్టీల నేతలు కూడా బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. యమునా కాలుష్యం పైనే మూడు పార్టీలు ప్రచారం చేశాయి. బీజేపీ 68 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీకి ఒక్కొక్క సీటు కేటాయించింది. మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి. ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది. కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.

## 'ఆశ డే "కు డిప్యూటీ జిల్లా అధికారి నాగేంద్ర నాయక్ హాజరు





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో - నరేంద్ర (శుభోదయం న్యూస్) : సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, ప్రతి నెలా మొదటి మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగును. ఇందులో భాగంగా డాక్టర్ అఫ్తాఫ్ మరియు డాక్టర్ ఆశ్రీత ఈరోజు నిర్వహించిన ఆశా డే మీటింగ్ కు డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో కానుపులను పెంచాలని, హై రిస్క్ గర్భవతులపై సిబ్బంది, ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి అన్ని వైద్య పరీక్షలు చేపించి, సురక్షిత కానుపు అయ్యేవరకు నిరంతర పర్యవేక్షణ వహించాలని ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలకు సూపర్వైజర్లకు ప్రత్యేకించి తెలియజేయడం జరిగింది. అంతే కాక అనీమియా ముక్త్ భారత్ క్రింద రక్తహీనత గల గర్భవతులను గుర్తించి, వారికి పౌష్టికాహారం గురించి తెలియచేస్తూ, అంగన్వాడీ వారిద్వారా వారికి పౌష్టికాహార పదార్థాలు అందేలా చూడాలని తెలియచేశారు. అంతే కాక సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలనీ సూచించారు.అంతే కాక ఫిబ్రవరి 10వ తేదీన జరగబోయే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరి టీబీ యూనిట్ సూపర్వైజర్ శ్రీనివాసులు పాల్గొని, క్షయ వ్యాధిపై ఇంటింటి సర్వే చేసి,టీబి కేసులను గుర్తించాలి అని తెలియచేశారు.

## శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణంలోని ఓవి రోడ్ లో ఉన్న బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ నందు మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఆటల పోటీలలో మరియు పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులను



అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ డిగ్రీ అనంతరం కోర్సుల పై దృష్టి సారించి భవిష్యత్తు లో తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకి సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు,చైర్మన్ ఉన్నం భాస్కరరావు గారి తనయుడు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : తిరునాళ్ల వేడుకకు స్వగ్రామం రెంటచింతలకు వచ్చిన యువకుడు కుటుంబీకులు, బంధుమిత్రులతో సరదాగా గడిపి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గుంటూరులో నివాసం ఉంటున్న బాపనపల్లి నాగ సురేంద్ర (32) తిరునాళ్ల వేడుకల్లో పాల్గొనేందుకు స్వగ్రామమైన రెంటచింతలకు ఫిబ్రవరి 1వ తేదీన వచ్చి తల్లిదండ్రులు, బంధుమిత్రులతో సరదాగా గడిపాడు. వేడుకల అనంతరం కుటుంబీకులకు వీడ్కోలు చెప్పి స్నేహితుడిని ఎక్కించుకొని మోటార్ బైక్ పై తిరుగు ప్రయాణం చేయగా దాచేపల్లి వద్ద డివైడర్ ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై ఉన్న స్నేహితుడు మాదాను సాగర్ బాబు రక్తసిక్తమై తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుని నరసరావుపేట ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. మృతుడు గుంటూరులో ఓ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంపై దాచేపల్లి ఎస్సై పాపారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థినులపై కర్రతో విచక్షణారహితంగా ప్రిన్సిపల్ దాడి - అధికారుల విచారణ



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : క్రమశిక్షణ పేరుతో విద్యార్థినులపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేసి వాతలు పడేలా కొట్టిన కేజీబీవీ ప్రిన్సిపల్ చర్యను నిరసిస్తూ బాలికల తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం మంగళవారం వెలుగుచూసింది. గోలి గ్రామానికి చెందిన విద్యార్థినుల అక్క బావ మిట్టగుడిపాడు గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలకు సాయంత్రం వెళ్ళగా, వారికి ఫోన్ రావడంతో పాఠశాలలోని టెర్రస్ పైకి ఫోన్లో మాట్లాడటం పాఠశాల ప్రిన్సిపల్ రాజకుమారికి ఆగ్రహం కలిగించింది. వారు పాఠశాల వదిలి వెళ్ళిన తర్వాత ఆ బాలికలను క్రమశిక్షణ పేరుతో ప్రిన్సిపల్ విచక్షణారహితంగా కొట్టింది. సదరు బాలికల తల్లిదండ్రులు ఆనందబాబు, ఏసుమణిలు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన జిల్లా జి సి డి ఓ రేవతి, సత్తెనపల్లి డిప్యూటీ ఈవో ఏసుబాబు, ఎంఈఓ శివ నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పాఠశాలకు వెళ్లి బాలికలను పరామర్శించి విచారణ చేపట్టారు.

## రాతన కొత్తూరులో భార్యను చంపిన భర్తను అరెస్టు చేసిన పోలీసులు...

### ఎస్సై, సీఐ లను అభినందించిన ఎస్పీ....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామం లో సోమవారము షేక్ మా బున్ని ( 35) ను ఆమె భర్త షేక్ అక్బర్ వలీ చంపడంతో, హత్య చేసిన షేక్ అక్బర్ వలిను పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్, తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి తమ సిబ్బంది కలిసి మంగళవారం అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. హత్య చేసిన ముద్దాయి షేక్ అక్బర్ వలిను మీడియా ముందుకు తీసుకొచ్చి డిఎస్పి వెంకట్రామయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పి వెంకటరామయ్య మాట్లాడుతూ రాతన కొత్తూరు గ్రామానికి చెందిన షేక్ మాబున్నీ ను చెన్నంపల్లి గ్రామానికి చెందిన అక్బర్ వలి తో వివాహం జరిగిందని, అయితే కొంతకాలం తర్వాత షేక్ మాబున్ని భర్తను వదిలేసి తమ తల్లిదండ్రుల వద్ద రాతను కొత్తూరు గ్రామంలో నివాసం ఉందన్నారు. అయితే సోమవారం ఉదయం 9 గంటల సమయంలో రాతన కొత్తూరు గ్రామంలోనే తమ తల్లిదండ్రుల పొలంలో షేక్ మాబున్ని వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా ఆమె భర్త షేక్ అక్బర్ వలి అక్కడికి వెళ్లి ఆమెను పిడుబాకు తో పొడిచి చంపినట్లు తెలిపారు. హత్య చేసిన నిందితుడు షేక్ అక్బర్ వలి ను రూరల్ సీఐ పులి శేఖర్ ఎస్ఐ కృష్ణమూర్తి, తమ సిబ్బంది చాకచక్యంగా సకాలంలో గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో జిల్లా ఎస్పీ వీరందరినీ అభినందించినట్లు ఆయన తెలిపారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా... తుగ్గలి ఎంపీడీవో విశ్వ మోహన్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి లో మంగళవారం జరగవలసిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ను వాయిదా వేసినట్లు ఎంపీడీవో విశ్వమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోసం ఉదయం 11:30 గంటలకు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారని, అయితే ఈ సమావేశానికి ఎంపీపీ ఎర్ర నాగప్ప, ఎంపిటిసిలు రాందాస్ నాయక్ (ఉప్పర్లపల్లి ),పుష్పవతి (రాంపురం) లు హాజరయ్యారు. 17 మంది ఎంపీటీసీలు గాను ఎంపీపీ తో కలిపి మొత్తం ముగ్గురు హాజరు కావడంతో ఎంపిటిసి ల కోరం లేనందున ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. మరల ఈ సమావేశం 5వ తేదీ బుధవారం ఉదయం 11:00 నిమిషాలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపిటిసి లకు తెలియకుండా తీర్మానాలు చేయడంతో సమావేశానికి హాజరు కాలేదు. మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపిటిసి లకు తెలియకుండా అధికారులు, ఎంపీపీ తీర్మానాలు చేయడం వల్ల తాము మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదని పలువురు ఎంపీటీసీలు తెలిపారు. మండలానికి వస్తున్న మండల పరిషత్తు నిధుల ను తమకు తెలియకుండా ఎంపీపీ, అధికారులు కలిసి వారికి అనుకూలమైన వారికి తీర్మానాలు ఇస్తూ నిధులు వారికి కేటాయించడంతో తాము సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంపై అధికారులు కానీ ,ఎంపీపీ గాని తమకు తెలియజేయడం లేదని వారు తెలిపారు. ఇక నుంచైనా ఎంపీటీసీలుగా తమను గుర్తించి తమ గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు తమ ద్వారా ప్రతిపాదనలు పంపి మంజూరు చేయాలని పలువురు ఎంపీటీసీలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### బోయళ్ల నారాయణరెడ్డి వరికుటి చిరంజీవి





పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం సిఎస్పురం మండలం కోయిలంపాడు గ్రామంలో వెలిసియున్న శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి టిడిపి నాయకులు వరికూటి చిరంజీవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఇద్దరికీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు పలువురు పాల్గొన్నారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్( శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పండుగలకు, పర్వదినాలకు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిధి రోజున లోకానికి వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడు జన్మించాడని మన శాస్త్రాలు చెబుతున్నాయని, సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిశ నిర్దేశాన్ని మార్చుకున్న రోజు రథసప్తమి అని, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం వలన పాపాలు విముక్త మవుతాయని, అనారోగ్యాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రజలకు అపారమైన నమ్మకమని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, యర సింగ్ రాయుడు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు

## నారా లోకేష్ ని కలసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి





కనిగిరి, రిపోర్టర్ - ఈ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నారా లోకేష్ ని మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు.కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించి సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్కూల్స్ లో వసతులు, స్టాఫ్ కొరత, ట్రిపుల్ ఐటి మరియు సాంకేతిక కారణంగా వాయిదా పడిన రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ గురుంచి చర్చించారు.సానుకూలంగా స్పందించిన లోకేష్ వీలైనంత త్వరలో బయో గ్యాస్ ప్లాంట్ కు శంకుస్థాపన చేద్దాం అన్నారు.అనంతరం నడికుడి - శ్రీ కాళహస్తి భూసేకరణ జరుగుతున్నా తీరు మరియు పెండింగ్ పనుల గురుంచి సీఎస్ విజయానంద్ ను కలసి వినతిపత్రం అందజేసారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ యం.డి సిహెచ్ ద్వారకా తిరుమలరావును కలవడం జరిగింది.

## ఎంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పండుగలకు, పర్వదినాలకు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిధి రోజున లోకానికి వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడు జన్మించాడని మన శాస్త్రాలు చెబుతున్నాయని, సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిశ నిర్దేశాన్ని మార్చుకున్న రోజు రథసప్తమి అని, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం వలన పాపాలు విముక్త మవుతాయని, అనారోగ్యాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రజలకు అపారమైన నమ్మకమని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, యర సింగ్ రాయుడు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## ఘనంగా కామ్రేడ్ నీరుకట్టు మస్తానయ్య 26వ వర్ధంతి : డా. ఆకుపాటి





పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణంలోని స్థానిక నిరుకట్టు మస్తానయ్య ఇంటి వద్ద 26వ వర్ధంతికి నివాళులు అర్పించిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అనంతరం దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు నీరుకట్టు మస్తానయ్య కుటుంబ సభ్యులు మరియు చాంద్ భాష ,ఇండ్ల నరసింహరావు, పుప్పాల రామ్మూర్తి, కటకం భాను, కంది శెట్టి హజరత్, తదితరులు పాల్గొన్నారు.

# మా బడి మాకే కావాలి : విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్తులు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): మా బడి మాకే కావాలి అంటూ రెడ్డి కొత్తపల్లి లోని రెండు గ్రామాల మాదిగ పల్లెల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు.సిఎస్ పురం మండలం లోని రెడ్డి గారి కొత్తపల్లి రెండు మాదిగ పల్లెల యందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిపి బడి ఉన్నది.ఆ బడిలో సుమారు విద్యార్థులు 40 మంది వున్నారు.ఈ మధ్యకాలంలో పాఠశాల విలీనం చేయటానికి



ప్రయత్నిస్తున్నారని ఆ మాదిగ పల్లె గ్రామస్తులు తెలుసుకొని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు కనిగిరి నియోజకవర్గం కో ఇంచార్జ్ జెపి రాజు మాదిగ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బలబద్ర శ్రీను మాదిగ ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు నేదరపల్లి బెంజిమెన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర రవి వీరి దృష్టికి తీసుకురాగా మండల ఎంఈఓ ప్రసాద్ గారికి మా స్కూలు మాకే కావాలి అని అర్జీ ఇవ్వటం జరిగినది. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మా పాఠశాల నందు రెండు మాదిగ పల్లెలకు గాను 40 మంది విద్యార్థులు చదువుతున్నారు. మా పల్లెల నుండి రెడ్డి గారి కొత్తపల్లిలోని పాఠశాలకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంది మధ్యలో వాగు కూడా ఉంది వర్షం పడినచో రెడ్డి గారి కొత్తపల్లి గ్రామమునందు బురద రోడ్లు గుంటలు, చిల్ల చెట్లతో కూడిన వాతావరణం ఉంది ఈ రోడ్డు మధ్యలో విషపురుగులు మరియు వీధి కుక్కలు కలవు గనుక విద్యార్థుల తల్లిదండ్రులు తండ్రులమైన మేము ఊర్లో ఉన్న వారికి చదివితే చాలు అనుకుంటున్నాము ఈ పాఠశాలలో గతంలో చదివిన విద్యార్థులు నవోదయ గురుకుల పాఠశాలకు ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా అర్హతలు సాధించారు గనుక మా పాఠశాలను మాకే ఇవ్వవలసిందిగా రెండు మాదిగ పల్లెలో 100 కుటుంబాలు నివసిస్తున్నాము ఎంఈఓ గారు లేని పక్షాన ప్రస్తుతం ఉన్న డిటి గారికి అర్జీ ఇవ్వటం జరిగినది ఎంఈఓ గారికి ఫోన్ చేసి ఈ విధంగా ఇస్తున్నాం సార్ అని అంటే నిన్ననే మేము ఒక ఏకాభిప్రాయానికి వచ్చినాము మీ స్కూలు మీ కాడనే ఉంటాది అది ఎటువంటి మార్పులు చేయమని అందరు విద్యార్థులు అక్కడే చదివే విధంగా మీ నిర్ణయం తీసుకున్నామని ఎంఈఓ గారు అనటం చాలా సంతోషకరంగా ఉందని ఆ గ్రామస్తులు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు వారికి గౌరవనీయులు మానేసిరి మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకున్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



చంద్రశేఖరపురం మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం సి ఎస్ పురంలోని బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు క్యాన్సర్ పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్,ఆర్ టి సి కండక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కల్పించారు.పొగాకు గుట్కా, అల్కహాల్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు.తల్లిదండ్రులకు ఇవి తీసుకోకుండా అవగాహన కలిగించాలని విద్యార్థులకు తెలిపారు.క్యాన్సర్?ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సాహించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యతని హెల్తీ లైఫ్?స్టైల్?తో క్యాన్సర్? కేసులను నిరోధించవచ్చని అన్నారు.ప్రతి సంవత్సరం క్యాన్సర్? డేని ఒక్కో థీమ్?తో చేస్తారని ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్?ని అంశం గా తీసుకోని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రమాద కారకాలను తగ్గించడం వల్ల 30 నుంచి 50 శాతం క్యాన్సర్?లను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందని అన్నారు.బయటతినే ఫుడ్స్, సింథటిక్ కలర్స్, అన్?హెల్తీ ఫుడ్ క్యాన్సర్ కారకాలను పెంచుతుంది కాబట్టి తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్? ప్రోటీన్లతో నిండి ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు.రోజు పౌష్టికాహారం తీసుకుంటూ యోగ, మెడిటేషన్, వ్యాయామం చేయాలని సంపూర్ణ ఆరోగ్యం అనేది బంగారు బాల్యం కార్యక్రమంలో ఒకటని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యాడికి మండలం తిప్పారెడ్డి పల్లిలో ఉచిత కంటి పరీక్షలు




యాడికి ఫిబ్రవరి 04 మండల రిపోర్టర్ – బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): మండల పరిధి లోని తిప్పారెడ్డిపల్లి గ్రామం లో మండల ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న



ఆదేశాల మేరకు 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 5గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాముడు ,104 డి ఇ ఓ అనిల్, పైలట్ బాలాజి ,ఏ యన్ యం స్వర్ణలత, అంగన్ వాడి టీచర్ రాజ్యలక్ష్మి, ,ఆయా జైనూబీ,ఆశా కార్యకర్త పద్మావతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ నిధి లోన్లు డ్వాక్రా మహిళలకు లాభమా.. నష్టమా?



నూజివీడు ప్రతినిధి ఫిబ్రవరి 4. (శుభోదయం న్యూస్):డ్వాక్రా మహిళా ఈ లోన్ విషయంలో ఎంత నష్టపోతుంది.స్త్రీ నిధి లోన్ లో అసలు ఎవరి పాత్ర ఎంత డ్వాక్రా మహిళ ఏ విధంగా నష్టపోతుంది మీకు పూర్తి వివరాలు అందిస్తాను ఇక ముందుగా గ్రామ సమైక్య నుండి పదిమంది సభ్యులు ఒక తీర్మానం చేసి వివో కీ అందిస్తారు... అక్కడినుండి సిసి అనంతరం ఏపీఎం ఇక అక్కడ నుండి బ్యాంకు ఇలా స్త్రీ నిధి లోన్ మొదలవుతుంది. ఇక స్త్రీ నిధి లోన్ తీసుకున్న తర్వాత వివో కీ కొంత అమౌంట్ ఇవ్వాలి అనేది రూలు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారుగా లక్ష రూపాయలకే 2000 నుండి 3000 దాకా నగదు ఇస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక మొదటి నెల ప్రారంభం అవుతుంది ఈ డ్వాక్రా మహిళలు ప్రతిరోజు కూడా ఏదో ఒక పనికి వెళ్తూ ఉంటారు ఈ హడావుడిలో కొంతమంది డ్వాక్రా మహిళలు చదువుకున్న వారు ఉంటారు చదువుకోని వారు ఉంటారు ఈ నేపథ్యంలో చదువుకున్న వారు పదిమంది గ్రూపు సభ్యులు ప్రతినెల ఒకరిని బ్యాంకుకు పంపించి లోన్ అమౌంట్ కట్టిస్తుంటారు. ఇక కొంతమంది చదువుకోని వారు ఉదయాన్నే పనికి వెళ్లేవారు ప్రతి నెల కట్టే అమౌంట్ విషయంలో అంటే సుమారు పదిమంది సభ్యులు ఒక 70 వేల రూపాయలు తీసుకుంటే సుమారు 2200 ప్రతినెలా కట్టాలి అంటే పదిమంది సభ్యుల అమౌంటు 22000 అనుకుందాం వీరు పనికి వెళ్లే సమయంలో వారి దగ్గరలో ఉన్న వివో కి అమౌంట్ కట్టమని చెబుతారు ..... కానీ కొంతమంది వివోలో ఏం చేస్తున్నారంటే ఆ నగదును ఈ నెల వాడుకొని వచ్చే నెలలో కడుతున్నారు అంటే ఇక్కడ డ్వాక్రా మహిళలకు రెండు నెలల వడ్డీ పడుతుంది....ఇక్కడ డ్వాక్రా మహిళల నష్టపోతుంది...ఇంకోటి అలానే బ్యాంకులు దగ్గర ఉండే గ్రామాల్లో ఉండే బీసీ పాయింట్లు ఉంటాయి అక్కడికెళ్ళి కొంతమంది చదువుకున్న వారు చదువుకొని వారు ఆ బీసీ పాయింట్ వాళ్లకు ఈ నగదు ఆ అకౌంట్లో కట్టమని ఇవ్వగా కొన్నిసార్లు కట్టినట్టు రిసిప్ట్ రావడం జరుగుతుంది కొన్నిసార్లు పెండింగ్ అని వస్తుంది కానీ డ్వాక్రా మహిళలు అది చూడరు. ఇక పెండింగ్ విషయాన్ని ఈ డ్వాక్రా మహిళలు చూసుకోకుండా ఇంటికి వెళ్లి పోతారు... వచ్చే నెలలో అదే బ్యాంకుకు వెళ్లి మరల డబ్బులు కట్టాలని వెళ్ళినప్పుడు ఆ బ్యాంకు వాళ్లు చెబుతారు మీరు పోయిన నెల అమౌంట్ కట్టలేదు అని ఆ బీసీ పాయింట్ అతన్ని అడిగి ఆ బ్యాంకు వాళ్ళని అడిగి ఏం చేయాలో పాలు పోక ఇక్కడ నష్టపోతున్నారు.. ఇప్పటికీ రెండు సార్లు నష్టపోయింది.ఇక బీసీ పాయింట్ లో ఇచ్చిన స్లిప్ ఉంటుంది కదా ఆ స్లిప్పు రెండు రోజుల్లో గనక అలానే ఉంచితే దాని మీద ఉన్న ఇంకు మొత్తం పోయి వైట్ అవుతుంది అప్పుడు ఆ స్లిప్ తో కూడా ఇబ్బంది పడుతున్నారు. ఆ స్లిప్పు లేకపోతే మరో నెల వడ్డీ అమౌంట్ కట్టాలి అంటే మూడోసారి కూడా నష్టపోతుందికొంతమంది తెలివిగల డ్వాక్రా మహిళలు దాన్ని జిరాక్స్ తీపించుకుంటున్నారు... కానీ కొంతమంది జిరాక్స్ తీపించుకో పోవడంతో ఆ నెల కూడా వడ్డీ విషయంలో నష్టపోతున్నారు...ఇక అసలు ఆట ఇప్పుడు మొదలవుతుంది.స్త్రీ నిధి లోను తీసుకున్న డ్వాక్రా మహిళ ప్రతినెల కట్టే అమౌంట్ అనేది ముందుగా గ్రామ సమాఖ్య లో కడతారు.. గ్రామ సమైక్య నుండి సెర్ఫ్ ఎకౌంటు కి నగదు బదిలీ అవుతుంది. ఇక ఇక్కడ నుండి కొంతమంది స్త్రీ నిధి మేనజర్లు సీసీలు తమ ఆట మొదలుపెడతారు అన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలానో చెబుతా వినండి ఒక గ్రామంలో సుమారుగా 30 నుండి 40 గ్రూపులు ఉంటాయి అందులో పది గ్రూపులు స్త్రీ నిధి లోను తీసుకుంటారు ఒక ఐదు గ్రూపులు ప్రతినెల కడుతూ ఉంటారు మరో ఐదు గ్రూపులు కట్టడం మానేస్తారు. అప్పుడు గ్రామ సమాఖ్య నుండి సెర్ఫ్ కొచ్చిన ప్రతి నెల కట్టే డ్వాక్రా మహిళ ఎమౌంటును ఎవరైతే ప్రతి నెల కట్టరో వారికి అటాచ్ చేస్తారు దేనికి ఇంకో నెల కడతారు కదా ఆ అమౌంట్ కట్టే వరకు అడ్జస్ట్ చేయొచ్చని కానీ ఇక్కడే డ్వాక్రా మహిళ నష్టపోతుంది.ఇప్పుడు నాలుగో సారి నష్టపోయింది.అంటే కట్టే వాళ్ళు కడుతున్నప్పటికీ కట్టని వాళ్ళు అలానే ఉన్నప్పటికీ ఇద్దరికీ ఒకటే వడ్డీ పడుతుంది. ది డ్వాక్రా మహిళలకు తెలియక సుమారుగా రూపాయి నుండి రెండు మూడు రూపాయలు వడ్డీ పడుతుంది. అసలు తీసుకున్నది ఎంత మనం కట్టింది ఎంతో కూడా స్త్రీ నిధి తీసుకున్న డ్వాక్రా మహిళలకు అర్థం కాదు. మరి ఇంత జరిగే స్త్రీ నిధి నష్టాలు డ్వాక్రా మహిళలకు అవసరమా... తస్మాన్ జాగ్రత్త ఓ డ్వాక్రా మహిళ..మరో వార్తతో మీ ముందుకు ఆంజనేయుడికి ఉన్నంత తెలియని బలం డ్వాక్రా మహిళలకు ఉంది.

## ఆర్ఎస్ పెండేకల్ వైయస్సార్సీపి నేత మధు యాదవ్ తల్లి సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్) : మండలం పరిధిలోనే ఆర్ఎస్ పెండేకల్ కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు మధు యాదవ్ తల్లి సావిత్రమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దీంతో ఆమె అంత్యక్రియలు బుధవారం ఉదయం 11 గంటలకు ఆర్ఎస్ పెండేకల్లులో జరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 68వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవ వేడుకలు



దెందులూరు, ఫిబ్రవరి 4 (శుభోదయం న్యూస్):దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజకవర్గంలో ఉండడం తన పూర్వజన సుకృతంగా భావిస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో అమ్మవారి ఉత్సవాలను ఎమ్మెల్యే



చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయపద్ధంగా వేద పండితులచే పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## వాహనచోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించిన టివిఎన్ లక్ష్మీ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ నందు మంగళవారం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పలు వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అదే విదంగా కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించుట వలన కలుగు ప్రయోజనముల గురించి వివరించుట జరిగినది. అదేవిధంగా కందుకూరు టాక్సీ స్టాండ్ ఓనర్ మరియు డ్రైవర్ సోదరులను రవాణా శాఖ కార్యాలయం నందు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినది. మద్యం సేవించి వాహనమును నడుపు రాదని, తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే వాహనమును నడుపవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు, నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి గోపి నాయక్ పాల్గొన్నారు.




## డోన్ కెమెరా బహుకరణ చేసిన డాక్టర్ మన్నే రవీంద్ర



ఎర్రగొండపాలెం, ఇంచార్జ్ కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా ఎస్పీ. ఎఆర్ దామోదర్ మంగళవారం ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కు, డ్రోన్ కెమెరా బహుకరణ చేశారు. డోన్ కెమెరా బహుకరణ చేసిన డాక్టర్ మన్నే రవీంద్రకు ఎస్పీ దామోదర్ అభినందనలు తెలిపారు.

## సాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎర్రగొండపాలెం, ఇంచార్జ్ కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ కార్యవర్గం మంగళవారం అయ్యప్ప స్వామి గుడి నందు నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది.. నాయి బ్రాహ్మణ టౌన్ అధ్యక్షులు. పాలూరు గురుమూర్తి. గౌరవ అధ్యక్షులు. దర్శి గుంట్ల సత్యనారాయణ. లింగాల పెద్ద చెన్నయ్య.. ఉపాధ్యక్షులు. ముటుకూరు వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి. గాజులపల్లి పెద్ద పాలంకయ్య. జాయింట్ కార్యదర్శి. లింగాల చిన్న చెన్నయ్య. ట్రెజరీ. గుడిబండ్ల శ్రీనివాసరావు.. జాయింట్ ట్రెజరీ. పాలూరి వెంకట నారాయణ. కార్యవర్గ సభ్యులు. లింగాల వెంకట చెన్నయ్య..

## పుల్లలచెరువు, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్

### సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చెయ్యాలి




ఎర్రగొండపాలెం ఇంచార్జ్ కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : పోలీస్ స్టేషన్ ల మరియు సర్కిల్ ఆఫీస్ ల స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పుల్లలచెరువు, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లను మరియు యర్రగొండపాలెం సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ జిల్లా ఎస్పీ దామోదర్ తనిఖీ నిర్వహించారు. స్టేషన్/సర్కిల్ ఆఫీస్ పరిసరాలను, గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత క్వార్టర్స్, స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, పలు రిజిస్టర్లు, సిడి ఫైల్స్ మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితిని, ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతున్నాయో, ఎంతమంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో ఆరా తీశారు. క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసుల్లో విచారణ వేగవంతం చేసి పెండింగ్లో ఉన్న కేసులు త్వరగా పూర్తి చేయాలని





ఆదేశించారు.సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చెయ్యాలని, మహిళలు/ చిన్నారులు/వృద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేర కట్టడికి బస్టాండ్లు, స్టేషన్ల వంటి రద్దీ ప్రదేశాల్లో విజువల్ పోలీసింగ్ చేపట్టి వాహనాల తనిఖీలు, అనుమానితులను గుర్తించి విచారించాలని, చెడునడత గలవారిపై, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ట్రాఫిక్ రూల్స్ పాటించనివారిపై తగిన చర్యలు తీసుకోవాలని, డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని, స్టూడెంట్స్ కి గుడ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాల్లోప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు.పుల్లల చెరువు పోలీస్ పరిధిలోని 45 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. స్థానికంగా జరిగే నేరాలతో పాటు గ్రామాల్లో జరిగే ఏదైన నేరాలు/ గొడవలను నిఘా నేత్రాలు నిక్షిప్తం చేస్తాయని, పోలీసులకు కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజీలు కీలకంగా మారుతున్నాయన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, బాధితుల ఫిర్యాదుల పట్ల ఏలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని, ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మనలను పొందాలని పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని సూచించారు.జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వై.పాలెం సిఐ ప్రభాకర్ రావు, పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్, వై.పాలెం ఎస్సై చౌదయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

## మూలగుంటపాడు గ్రామ భూసమస్యలపై డిప్యూటీ కలెక్టర్ పరిశీలన



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో నిలిచిపోయిన సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి గ్రామస్తులు కలెక్టర్ కి అర్జీ సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ వర కుమార్ ని గ్రామాన్ని సందర్శించి పరిశీలించేందుకు ఆదేశించారు.సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా, డిప్యూటీ కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అధ్యక్షులు సన్నీబోయిన శ్రీనివాసులు నాయుడు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారం కోరారు.భూముల రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అధికారులు గుర్తించారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్, చిగురుపాటి గిరి, నరాల సుధాకర్ రావు, మల్లికార్జున, వెంకట్రావు, నరసింహం, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొని తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ సహాయంతో సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.

## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఏపీ టీజీ రాష్టాల అధ్యక్షులు శంకర్ తిరుపతి పర్యటన...



(శుభోదయం న్యూస్) : తన జిల్లాల పర్యటన బాంగా తిరుపతికి రానున్నారు. మంగళవారం, బుధవారం తిరుపతిలో ఉండనున్నారు.రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఏపీ టీజీ రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ రెండు రోజులు తిరుపతిలో అందుబాటులో ఉండనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.రజక పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులు రజక నాయకులు నన్ను కలవాలంటే ఈ కింది నెంబర్స్ ని సంప్రదించవచ్చని శంకర్ తెలిపారు. 8096646072 / 6304330529....

## బండ్లమిట్ట సెంటర్లో డిజిటల్ వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలి ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లా మధు




ఒంగోలు, శుభోదయం న్యూస్ : ఒంగోలు టౌన్ బండ్లమిట్ట సెంటర్ పావురాళ్లు సెంటర్ అంటే ఎంతో ప్రాముఖ్యం ఉండేది వందలాది పావురాలు ఒక్క రాజుకోట లాగ గూడులు ఉండేవి అందులో మరియు ఆ సెంటర్ రోడ్డు మీద ఉండేవి టౌన్ లోని ప్రజలు ఆ సెంటర్ కి వచ్చి వాటికి రకరకాలు గింజలు వేసేవారు ఎంతో సందడిగా ఉండేది. శనివారం సాయంత్రం మేకలు, పొట్టేలు అమ్మకాలు సంత జరిగేది. బండమిట్ట సెంటర్ చుట్టు అంకమ్మ గుడి, పార్వతమ్మ గుడి, పెద్ద మసీద్, కన్యకాపరమేశ్వరి గుడి పండగల సందర్భంగా అంకమ్మ తల్లి తిరణాలు ఎడ్డు బళ్ళు తో ఊరేగింపులు, దసరా పండగ వస్తే నాలుగు



వైపుల విద్యుత్ లైట్స్ రకరకాల అలంకరణలతో ఎంతో సందడి గా వేలాది మంది పదకొండు రోజులు నగర ప్రజలు ఈ సెంటర్ లో వచేవాళ్ళు చాలా సంతోషం గా అమ్మవారి దర్శనం చేసుకొని సంతోషం గా లైట్స్ అలంకరణ లో వేళ్లే వారు అంత సందడి ఉండేది. ఇప్పుడు సెంటర్ కళ తప్పింది దానిని మరల అసందడి ఆ కళ వచే విధంగా చూడగలరు.ఈ సెంటర్ లో డిజిటల్ లైటింగ్ వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణం చెయ్యగలిగితే ఈ సెంటర్ మరల అలాగే చుట్టుపూర్తి స్థాయి రోడ్స్, సెంటర్ డివ్కెడర్ లు చాలా పగిలి పోయినవి, పుట్



పాత్ లు ఏర్పాటు చేయగలిగితే బాగువుంటుంది.గతంలో ఒంగోలు శాసన సభ్యులు గౌ. శ్రీ దామచర్ల జనార్ధన్ గారు, మాజీ కమిషనర్ వెంకట కృష్ణ గారు బండమిట్ట సెంటర్ లో డిజిటల్ లైటింగ్ వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తాము అని మీడియా లో, పత్రికలలో వార్తలు వచ్చాయి నగరంలో 17 సెంటర్స్ లో వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తాను అని చెప్పారు. ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ గారు వెంటనే దీని మీద దృష్టి సారించి నిర్మాణం చెయ్యాలని పట్టణ ప్రజలు మరియు బండమిట్ట స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రైతులు అగ్రి స్టాక్ నందు పేర్లు నమోదు చేసుకోండి - వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత వెల్లడి.



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- పొలం ఉన్న ప్రతీ రైతు అగ్రి స్టాక్ నందు పేర్లు నమోదు చేసుకోవాలని తద్వారా పంట నష్టానికి చెల్లుబాటు అవుతుందని స్థానిక మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీమతి జి స్వర్ణలత తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం జరిగిన జయవరం టీ. నాయుడుపాలెం గ్రామాల్లో జరిగిన 'పొలం పిలుస్తుంది' సదస్సులో ఆమె మాట్లాడుతూ పంట నష్టం జరిగినప్పుడు రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు పి ఎం కిసాన్ యోజన అన్నదాత సుఖీభవ వర్తిస్తాయన్నారు. కనుక ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు వారి సిబ్బంది మరియు ఇరు గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పరివర్తన సంస్థ చాయ్ సంస్థచే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ పి.అమరనాథ్ ( కన్వీనర్ - చాయ్ ఆంధ్ర ప్రదేశ్ )




(శుభోదయం న్యూస్) : ఫిబ్రవరి 2వ తేదీ 2025న " ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని" పురస్కరించుకొని పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కన్సార్టియం ఆఫ్ హెల్త్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ (ఛాయ్ సంస్థ ) సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ సెక్రటరీ శ్రీ ఇరుదు స్వామి ఆదేశాల మేరకు తిరుపతిలోని అన్నారావు సర్కిల్ దగ్గర గల శ్రీనివాసపురం కాలనీ నందు కాలనీ మహిళలు సభ్యులతో కలిసి క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ సమావేశం నిర్వహించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ తెలియజేశారు.ఈ సందర్భంగా పల్లం.అమరనాథ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని క్యాన్సర్ మహమ్మారి లక్షణాలను ముందుగా గుర్తించి వైద్యుల సూచనలతో సకాలంలో ట్రీట్మెంట్ తీసుకుంటే ప్రాణాపాయ పరిస్థితుల నుంచి బయటపడొచ్చని అన్నారు. క్యాన్సర్ మూల కారణాలైన మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్యపానం లాంటి అనారోగ్యానికి గురి చేసే వాటికి



దూరంగా ఉండాలని ఆయన సూచనలు చేశారు. ప్రపంచ పరిధిలో క్యాన్సర్ బాధితుల శాతం పెరగడం వలన క్యాన్సర్ ప్రమాద సూచికలు ధ్వనిస్తున్నాయని తెలియజేశారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు ప్రజలకు హెచ్చరికలు చేస్తూ క్యాన్సర్ నిర్ధారణ కోసం స్వీయ పరీక్షల కోసం స్థానికంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి వైద్యాధికారుల సూచనలు తప్పక పాటించాలని దీనికోసం చాయ్ ఇంటర్నేషనల్ సంస్థ పర్యవేక్షణలో గత సంవత్సరం క్యాన్సర్ నిర్మూలన కొరకు జోనల్ స్థాయిలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో తిరుపతి యూత్ హాస్టల్ లో ట్రైనింగ్ ఆఫ్ ది ట్రైనర్ ( టి ఓ టి ) కార్యక్రమాన్ని నిర్వహించాము. ఆంధ్రప్రదేశ్లో పరివర్తన సంస్థ ద్వారా ముఖ్యంగా మహిళల్లో యువతల్లో నోటి క్యాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లపై విస్తృతమైన చైతన్యం కొరకు కరపత్రికలు, గోడపత్రికలు, ఆరోగ్య బ్రెస్ట్ క్యాన్సర్ హెల్ప్ యాప్ రూపాలలో అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి అభినయ సేవా సమితి కార్యదర్శి ఎన్ దొరస్వామి, పరివర్తన సేవా సంస్థ కార్యకర్తలు పి హరికృష్ణ, శ్రీనివాసపురం కాలనీ సభ్యులు మారమ్మ, చేరాలయ బుజ్జమ్మ, చెంచయ్య మరియు మహిళలు యువత పాల్గొన్నారు.ప్రజలు కూడా ప్రతినిత్యం కొంత సమయం ఆరోగ్యం పై దృష్టి సారించి వ్యాయామం దినచర్యగా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.క్యాన్సర్ అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి ప్రసంగించిన నవీన్ కుమార్ రెడ్డిని శాలువతో పుష్పగుచ్ఛంతో అధ్యక్షులు దామోదర్ రెడ్డి సభ్యులు సత్కరించారు..

## మద్యం దుకాణాల్లో నాణ్యమైన మద్యం లేకపోతే ఆ షాప్ యజమానిపై చర్యలు తీసుకుంటాం

### బొబ్బిలి ఎక్స్చేంజ్ సిఐ చిన్నం నాయుడు...




విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల ఏడు మద్యం దుకాణాలను మరియు మూడు బార్లను ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. బారులో ఉన్న మొత్తం మద్యం సీసాలను వెరిఫై చేయడం జరిగింది. ఏ బార్ లో కూడా ఏ మద్యం షాప్ కి సంబంధించిన మద్యం సీసాలు లేవు. అలాగే అన్ని మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్లు మెయింటెన్ చేయాలని, వాటిని ఉంచి అమ్మాలని లైసెన్సీదారులకు, నౌకరుణామాలకు గట్టిగా చెప్పడం జరిగింది. మద్యం షాపులలో సరియైన బ్రాండ్లు మెయింటెన్ చేయకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. మద్యం దుకాణాలకు సంబంధించిన మద్యం సీసాలు బార్ల లో ఉన్న ఎడల ఆ బార్లపై కేసులు నమోదు చేయబడును అని తెలిపారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేబీనాయన...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): చీకటి పాలకుల సామ్రాజ్యాన్ని చీల్చి, కాషాయ కాంతులతో హిందువుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపిన, హైందవ సామ్రాజ్య చక్రవర్తి శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ వారి జన్మదినం సందర్భంగా హనుమాన్ దీక్షా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈనెల 19-02-2025న బొబ్బిలి రాజా కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న జోనల్ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ పోస్టరును ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)నిన్న బొబ్బిలి కోటలో ఆవిష్కరించారు. ముగడ అనిల్, పొట్టేలు రవి మరియు హనుమాన్ దీక్షా సమితి యువత కలిసి మొట్టమొదటి సారిగా బొబ్బిలిలో ప్రతిష్ఠాత్మకంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించదలిచి, ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన గారిని సంప్రదించగా, యువత తలపెట్టిన ఈ కార్యక్రమానికి వారిని అభినందించి, తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ప్రోత్సహించారు.ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షా సమితి యువత నిర్వహించనున్న, ఈ పోటీలో పాల్గొనేందుకు 5 జిల్లాలు (విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం) నుండి సుమారు 150 మంది బాడీ బిల్డర్లు రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## చిత్రకళ లో రాణిస్తున్న విద్యార్థిని చొప్పరి మహేశ్వరి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్ శుభోదయం న్యూస్: జైపూర్ మండలం లోని కుందారం గ్రామంలోని చొప్పరి నర్సయ్య, స్వరూప దంపతుల కుమార్తె చొప్పరి మహేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 7వ తరగతి చదువుతుంది. అద్భుతమైన చిత్రాలు వేసిన మహేశ్వరి చిన్ననాటి నుండి చిన్న చిన్న బొమ్మలు వేసేది... ప్రస్తుతం పాఠశాల లోని ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి శ్రీనివాస్ శిక్షణ తో చిత్రకళ లో అనేక మెళకువలు నేర్చుకొని ఎన్నో కాంఫీటేషన్ లకు వెళ్లి ప్రతిభ సాదించి అవార్డులు గెలుచుకుంది... మహేశ్వరి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మణ్ రావు, సుజాత, రామ్ రెడ్డి, స్వరూప రాణి, రాజమోగిళి, సతీష్ కుమార్ లు అభినందించారు...

## జన్వాడ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్



శంకర్ పల్లి:(శుభోదయం న్యూస్ ): చేవెళ్ల నియోజక వర్గం శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మూడవ వార్షికోత్సవ మహోత్సవం లో పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ గారు ... మరియు వీరితోపాటు పాల్గొన్న శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు జన్వాడ గ్రామ మాజీ ఎంపిటీసీ మైసయ్య గారు , ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మన్నె వెంకటేష్ బైగల రాములు శ్రీశైలం, ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ బైగల రాజు, వైస్ చైర్మన్ కొండకల్ మహేందర్ మరియు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



ప్రతినిధి, శంకర్‌పల్లి:(శుభోదయం న్యూస్ ):ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను ప్రతి ఒక్కరూ గుర్తించాలని శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధి 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడ, ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా వస్తు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు మరెన్నో సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విరాళాలతో కడుపు నింపుతున్న కళాశాల యాజమాన్యంసహస్ర ఫౌండేషన్ సంగెం ప్రభుత్వ కళాశాల కి మధ్యాహ్న భోజన దాతృత్వం





సంగెం :(శుభోదయం న్యూస్ ):సహస్ర ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు పాత్తేపు ప్రవీణ్, ఉపాధ్యక్షులు పోలేబోయిన భరత్, సభ్యులు వద్లూరి సాయి, మంద మని, సింగం శివ, నాయిని వినయ్ సంగెం కళాశాలకు మధ్యాహ్న భోజనానికి 7000 ఏడు వేల రూపాయల విరాళం అందించడం చాలా గొప్ప విషయం. దీని ద్వారా పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.ఈ విరాళం విద్యార్థులకు పోషకాహారం అందించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. అంతే కాకుండా, ఇది విద్యార్థులకు చదువుపై దృష్టి పెట్టడానికి,మంచి ఫలితాలు సాధించడానికి తోడ్పడుతుంది. అని కళాశాల ప్రిన్సిపాల్ కాక.మాధవరావు పేర్కొన్నారు.సహస్ర ఫౌండేషన్ చేసిన ఈ మంచి పనికి అభినందనలు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వారికి స్ఫూర్తి కలగాలని కోరుకుంటున్నాను.వీరి సేవలు సమాజానికి ఎంతో అవసరం, ఆదర్శనీయం అని కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి.విజయనిర్మల అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాక.మాధవరావు ,అధ్యాపకురాలు బండి.విజయనిర్మల, మామిండ్ల బుచ్చిరెడ్డి,పవన్ కుమార్,రాజ్ కుమార్, సుధీర్ కుమార్,కుమారస్వామి, యాకసాయిలు, అనిల్ కుమార్,చిరంజీవి,మాధవి,అక్రమ్ అలీ,కుమారస్వామి,పద్మ, రమాదేవి, సదయ్య,లక్ష్మి, సంగీత, మరియు విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దిలీప్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బొంపెల్లి



వరంగల్: (శుభోదయం న్యూస్ ):పర్వతగిరి మండల కేంద్రంలోని పుల్లూరి దిలీప్ గౌడ్ నానమ్మ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావుఈరోజు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరి దిలీప్ గౌడ్ నానమ్మ పుల్లూరి ఎల్లమ్మ పార్థివదేహానికి కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుమారులు పుల్లూరి సమ్మయ్య, పుల్లూరి సారయ్య లను పరామర్శించి వారి కుటుంబ సభ్యులైన రంజిత్, రాజు, కర్ణాకర్, రజినీకాంత్ లకు తమ ప్రగాఢ సానుభూతి తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శాంతి రతన్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బిల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు,సోమారం మాజీ సర్పంచ్ వంగాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవులు, నారాయణపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బాబు, రంగు వెంకన్న బోట్ల కనకరాజు, పిట్టల రంజిత్, అఖిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్రాష్ట్ర కార్యదర్శి




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వలిగొండ మండలంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత ,ఆ హామీల అమలును మర్చిపోవడం నీచ స్వార్థ రాజకీయాలకు తార్కాణమని వారు అన్నారు.ఇటీవల కేంద్ర సహా మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని,ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు.మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానాతంటాలు పడ్డారని ఆరోపించారు. సమ్మిళిత అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థికరంగ వృద్ధి, పచ్చదనం వృద్ధి అవకాశాలను అపారంగా వినియోగించుకోవడం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు లాంటివి ప్రతిపాదించారని అన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా నిరుద్యోగులకు అన్యాయం చేశారనే గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారనే అంశాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చిపోవద్దని వారు హితవు పలికారు. నిరుద్యోగులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వరకు నిరుద్యోగ భృతి 3116 రూపాయల హామీని తక్షణమే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామీణ, జిల్లా స్థాయి నుండే యువజన సాధికారత కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నద్ధత చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగాసీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యువత నిరంతరం సమాజంలోని అంతరాలపై పోరాడాలని, శాస్త్రియ భావజాలం వైపు ఆలోచనలు చేసేలా యువతను చైతన్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా నేడు స్వార్థ పూరిత రాజకీయాలను భూస్థాపితం చేసేందుకు యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేలా మంచివైపు చూడాలని అందుకు సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న వామపక్ష రాజకీయ పార్టీలకు రావాలని వారుపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సలిగంజి వీర స్వామి,ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ. నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్, మెట్టు లక్ష్మీ నారాయణ, మామిడికాయల నరేష్,సంగీ అరవింద్, కాలే మల్లేష్, బెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాలి సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పెల్లి వరకు కిలోమీటర్ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లికి వెళ్లే మట్టిరోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లి కి వెళ్లడానికి కిలోమీటర్ వరకు మట్టి రోడ్డుతో ఇరు గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే,భువనగిరి,ఆలేరు ఎమ్మెల్యేలు దృష్టి సారించి నూతన బీటి రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దుప్పల్లి గ్రామం ఇటు మండలం భువనగిరి నియోజకవర్గంలోకి, ఎమ్మెల్యే పరిధి ఆలేరు నియోజకవర్గంలోకి రావడంవల్ల గ్రామం లోని సమస్యలు పరిష్కారం కావడం లేదని సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.అదేవిధంగా రాఘవపురం, పాలడుగు ఎక్స్ రోడ్ నుంచి దుప్పల్లి వరకు గల మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయమై ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని వెంటనే బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి చిత్తాపురం, దుప్పల్లి సిపిఎం నాయకులు ఏనుగుల నరసింహ, ఏటేల్లి నరసింహ, కందుల బిక్షం, రుద్ర పల్లి లింగయ్య, సలిగంజి నరసింహ, బాలగోని రాజు, భూపతి రాములు, రుద్రపల్లి రామలింగం, కందుల మత్స్యగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్సై గా పదోన్నతి పొందిన సత్యంకు సన్మానం సన్మానించిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉప్పునూతల సత్యం హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు తన యొక్క సేవలను అందిస్తూ అంతేకాకుండా ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ లో కూడా మంచి నైపుణ్యత కనబరిచి ఉత్తమ సేవలు అందించిన ఉప్పునూతల సత్యం ను ప్రభుత్వం గుర్తించి ఆయనకు ఏఎస్ఐగా ప్రమోషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన మార్నింగ్ వాకర్స్ గౌరవ అధ్యక్షులు సత్యంకు మంగళవారం శాలువలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఎస్సై సత్యం హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వి యుగంధర్ గౌడ్ మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు నాగేల్లివలి పోలేపాక బిక్షపతి ఉపాధ్యక్షులు మైసోల్ల శ్రీకాంత్ సభ్యులు పబ్బు స్వామి ఎడవెల్లి అనిల్ కాల్వు పోను రచ్చ శ్రీనివాస్ ఎండి జాంగిర్ బాలగోని మధు గాడిపల్లి అశోక్ బాలకృష్ణ ఎల్లంకి రాజు ఆదిమూలం సోమేశ్ మునుకుంట్ల వెంకటేశం జగన్ వెంకటేశం జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మాన్యశ్రీ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తారీఖున నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని మండలంలోని మాదిగ సోదరులు, అదేవిధంగా తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పల్లెర్ల నరసింహ పిలుపునిచ్చారు. స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులే కాకుండా బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ళ సుదర్శన్, బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కనతాల అశోక్ రెడ్డి, దోగిపర్తిసంతోష్ ,బచ్చు శ్రీనివాస్, గంగాధర్ దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి,ఆ మనగంటి శివకుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట పహాడీ హనుమాన్ దేవాలయం నూతన కమిటీ ఏర్పాటుచేసి ప్రమాణ స్వీకారం చేయించిన...



### ఇవో రవికాంత్, ఇఐ ఆండాళ్

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదం భరత్ కుమార్, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్...

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్) : సికింద్రాబాద్ నియోజక వర్గం, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో గల "పహాడీ హనుమాన్ దేవాలయం " యొక్క నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఇవో రవికాంత్, ఇ ఐ ఆండాళ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ యొక్క కార్యక్రమంనకు "ముఖ్య అతిథులుగా" ఆదం భరత్ కుమార్,ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీకి చైర్మన్ గా ఎం. లక్ష్మణ్ ప్రసాద్ ని, ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు,ఎల్ మూర్తి, కె. విష్ణు ప్రకాష్, పి.విటల్ రావు, బి సంతోష్ కుమార్ లు బలపరిచి ఈవో సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిల్ల రాంప్రసాద్, గంట రాజు సాగర్, అనంత కృష్ణారావు,దొమ్మాటి శివకుమార్, మంద సురేష్, అంజయ్య యాదవ్, ప్రభాకర్, రమేష్, అశ్విన్, వెంకట్, జగదీష్, జాఫర్, యూసఫ్,అమెర్, యాదుల్లా, అబ్దుల్ నిసార్, అరుణ్ కుమార్, రవి, మహిళా సీనియర్ నాయకులు కొమరమ్మ, లక్ష్మి, చంద్రకళ, సులోచన, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కులగణన సర్వే తప్పుల తడక కాంగ్రెస్ బీసీ లపై భారీ కుట్ర

### నీల నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉంది.బీసీ లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభా ను ఎక్కువ చేసి చూపించడం ఇది బీసీ లని అవమానించడమే అన్నారు.2014 లో బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ప్రశ్నించారు.బీసీ సబ్ కమిటీ కి బట్టి,పొన్నం ఉండాలి కానీ,ఉత్తమ్ ఎలా ఉంటాడు అన్నారు.ఇక్కడే కాగ్రెస్ కుట్ర అర్థం అవుతుందన్నారు.కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసింది,ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వం అని,2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభాను చూపించడం పెద్ద కుట్ర అని,బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు.మళ్ళీ బీహార్ తరహా లో రెండో సారి కుల గణన సర్వే చేయాలి అని,బీసీ కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని అలా చేయకుంటే కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి దయాకర్,కార్యదర్శి శ్రవీణ్,మోహన్ చారి,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి

### పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ





రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సంధర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటోలు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాధ్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %డ% బి శాఖ సహకార%శ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్, ఇ. ఇ. రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్, కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్న కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం



నూజివీడు ప్రతినిధి ఫిబ్రవరి 4. (శుభోదయం న్యూస్): సర్వే నంబర్ల ఆధారంగా కాంటూరు సరిహద్దులు నిర్ణయించకుండా కొల్లేరు ప్రాంత ప్రజల జీవనాధారం దెబ్బతీసే విధంగా 77 వేల ఎకరాల్లో ఇష్టానురాజ్యంగా చేపట్టిన విధ్వంసంపై అత్యున్నత న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించే దిశగా కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం కార్యచరణ రూపొందించింది. దీనిలో భాగంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు మంగళవారం సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డిని కలిసి సంప్రదింపులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేయకుండా కొల్లేరు ప్రాంత ప్రజల పొట్ట కొట్టిన విషయాన్ని, కొల్లేరు ప్రాంతంలో ఆక్రమణలు లేకపోయినప్పటికీ గత ప్రభుత్వ పెద్దలు తెరవెనక ఉండి కొందరు వ్యక్తులతో న్యాయస్థానంలో కేసులు వేయించడం వల్ల ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వర రెడ్డికి వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల జీవనానికి ఇబ్బందులు ఎదురైతే తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించి వారికి న్యాయం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో ధ్వంసం చేసిన 15 వేల ఎకరాల జిరాయితీ భూములు వెనక్కి ఇవ్వడంపై ఒక రిట్ పిటిషన్, తమకు న్యాయం చేయాలని కోరుతున్న కొల్లేరు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజలకు తరుపున మరొక రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి అవసరమైన నివేదికలను ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి అందజేశారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు న్యాయ సహాయం అందించడానికి ముందుకు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అసెంబ్లీలో మరోసారి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి అంగీకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ అడ్వకేట్ ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు సైదు సత్యనారాయణ, నంబూరి శివాజీ రాజు, బలే యేసు రాజు, కొల్లి వరప్రసాద్ (బాబి), ఘంటసాల మహాలక్ష్మి రాజు, బికేఎం నాని, తదితరులు ఉన్నారు.

# తబితా ఆశ్రమంలో పిల్లలను ఎగ్జిబిషన్ కి తీసుకెళ్ళిన.....

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు మద్దెల దినేష్

## చదువుతో పాటు ఆహ్లాదం, విజ్ఞానం,సామాజిక స్పృహ మరియు క్రీడలు అవసరం







గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) : గోదావరిఖనిలో గత కొన్ని వారాలుగా నడుస్తున్న ఎగ్జిబిషన్ కి రామగుండం లోని తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలను సోమవారం రాత్రి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో తీసికెళ్ళి ఎగ్జిబిషన్ లోని వివిధరకాల విద్యా, వైజ్ఞానిక, క్రీడలకు సంభందించిన వస్తువులను వారికి ఇప్పించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తబితా ఆశ్రమంలో ఉన్న పిల్లలు చదువుతున్నప్పటికిని వారు ఆశ్రమానికె పరిమితం కాకుండా వారికి ఎగ్జిబిషన్ లో ఉన్న పలు రకాల ఆటలను, స్టాల్స్ ను చూపెట్టి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వారికి చదువు తో పాటు ఆహ్లాదం, క్రీడలు, విజ్ఞానం అవసరం అని ఆయన అన్నారు.భవిష్యత్తులో ఈ ఆశ్రమంలో ఉన్న పిల్లలు పైచదువులు చదివి ఉన్నత స్థాయి కి ఎదిగేందుకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు మారుపల్లి నవీన్ కుమార్, రెణికుంట్ల నరేంద్ర, వై.లెనిన్, హెల్పింగ్ హాండ్స్ శ్యామ్, తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.తబితా ఆశ్రమ పిల్లలకు ఉచితంగా ఎగ్జిబిషన్ సందర్శనకు అవకాశం కల్పించిన అస్లాం గారికి దినేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పుల తడకగా కుల గణన సర్వే రిపోర్ట్...!

## టి.బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య



సంగెం (శుభోదయం న్యూస్ ):కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉందని బిసి ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య విమర్శించారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...బిసి లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభాను ఎక్కువ చేసి చూపించడం బిసిలను అవమానించడమేనని ఆయనన్నారు.2014 లో బిసిలు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ఆయన ప్రశ్నించారు.కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని ఇది బిసి వ్యతిరేక ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు.ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర అని ధ్వజమెత్తారు.బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.బిసి కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని,అలా చేయకుంటే కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలవుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల బిసి సంఘము మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ ఉన్నారు.

# బీర్కూర్ లో తపుడు రికార్డులు సృష్టించి కల్యాణలక్ష్మి మాయం చేసిన వీఆర్ఏ



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన సాంబయ్య కూతురు వివాహం డిసెంబర్ 12,2024న జరిగింది.కళ్యాణ లక్ష్మి అప్లై చేద్దామని మీసేవ కేంద్రానికి వెళ్ళగా 2019 లో అప్పటికే హా పేరు పైన కళ్యాణ లక్ష్మి మంజూరు అయినట్టు ఉంది. వినగానే కంగుతిన్న సాంబయ్య అప్లై చేసిన దరఖాస్తు డౌన్లోడ్ చేసి చూడగా గతం లో తాసిల్దార్ ఆఫీస్ లో వీఆర్ఏ గా పనిచేసిన గణేష్ కళ్యాణ లక్ష్మి డబ్బులను అతని భార్య అకౌంట్లో వేసుకున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈరోజు బాధితుడు మీర్జాపూర్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు రాంబాబు సహకారంతో ఈర్కూర్ మండల తాసిల్దార్ కు ప్రజావాణిలో పీరియడ్ చేశారు. దీనిపై బాధితుడు సాంబయ్య మాట్లాడుతూ... తన కూతురు పేరు మీద తప్పుడు పత్రాలు చించి కళ్యాణ లక్ష్మి డబ్బులను 2009లో డ్రా చేసుకున్న వ్యక్తి తాసిల్దార్ ఆఫీస్ లో వీఆర్ఏగా పనిచేసిన గణేష్ తీసుకున్నట్లు తెలిపారు కల్యాణ లక్ష్మి డబ్బులను అతని భార్య అకౌంట్లో వేసుకున్నట్లు గుర్తించామని అన్నారు అతనిపై చర్యలు తీసుకొని తమకు కల్యాణ లక్ష్మి డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కొరకు విరాళం

## అందజేసిన లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ స్వామి (సాయి రెడ్డి)



బీర్కూర్, మండలం రిపోర్టర్ ( శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం ఉపాధ్యాయులు 26 జనవరి రోజున భూంపల్లి గ్రామ వాస్తవ్యులైన స్వామి (సాయి రెడ్డి) ఉపాధ్యాయ బృందం అడగగా ఆయన వెంటనే స్పందించి ఆయన విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ప్రధాన ఉపాధ్యాయులు లోకేశ్వర్ ఆధ్వర్యంలో లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి ( సాయి రెడ్డి) ఈరోజు విద్యార్థులకు అల్పాహారానికి అయ్యే ఖర్చు 8600 రూపాయలను విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ కు అందజేశారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ మాట్లాడుతూ అడగగానే విద్యార్థులకు అల్పాహారం అందజేయడం సంతోషకరంగా ఉందని26 జనవరి కి కూడా ఆటల పోటీల్లోవిద్యార్థులకు ప్రైజులు కావాలని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అడగగానే విద్యార్థులకు నేనున్నానని తనకు తోచినంతగా సహకారం అందించడం పట్ల భూంపల్లి గ్రామస్తులు లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డిని అభినందిస్తున్నారు ఈ సందర్భంగా లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాసిగ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని లక్ష్మీ ఆగ్రోఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో. హై స్కూల్ చైర్మన్ స్వప్న రాజా గౌడ్. ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్. ఉపాధ్యాయులు హైమావతి లక్ష్మీనారాయణ ముత్తన్న. ఉమాదేవి. మాలతి. పిటి రమ్య చింతాల లింగం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ కు సన్మానం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : బాన్సువాడ ఫిబ్రవరి 04 బాన్సువాడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ను నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి వర్ని మండలం జలల్ పూర్ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఇటీవల వైస్ చైర్మన్ పదవి ముగీయడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు కాలనీలో చేసిన సేవలను కొనియాడారు పార్టీ బలపితం కోసం మరింత కృషి చేయాలని వారు జుబేర్ ను కోరారు ఈ కార్యక్రమంలో జలాల్ పూర్ గ్రామానికి చెందిన నాయకులు ప్రవీణ్ యాదవ్, షేక్ ఉస్మాన్ శ్రీను సాయిలు ఆనంద్ గౌడ్ అలాగే నాచుపల్లి కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ సేన అధ్యక్షుడు అఫ్రోజ్, శంకర్,లక్ష్మణ్, కుర్మ గంగారాం కీసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు శివారులో కొలువైన కలియుగదైవం తెలంగాణ తిరుమల దేవస్థానంలో నేడు ఆలయం లో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉత్సవ విగ్రహాలను సూర్యప్రభ వాహనం, స్వామి వారి స్వర్ణ రథం పై ఉంచి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు.తిమ్మాపూర్ కోలాట బృందం చే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రామేశ్వరంబండలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గుడి నిర్మాణం



కోసం తన తండ్రి కీర్తిశేషులు గూడెం సత్యరెడ్డి జ్ఞాపకార్థం ఐదు గుంటల సొంత స్థలం అందజేయడంతో పాటు, 20 లక్షల రూపాయల సొంత నిధులు అందజేసినట్లు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# : గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



గుమ్మడిదల (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్ మంగళవారం సిజిఆర్ ట్రస్ట్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. సమాజ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, ధర్మ, నర్సింగరావు, రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడిపై ప్రేమా విశ్వాసంతో ముందుకు సాగాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): భగవంతుడు పై ప్రేమ విశ్వాసంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో డాక్టర్ జల్లిపల్లి బ్రహ్మంగారి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి "భక్తుడు – భక్తి – భగవంతుడు" అనే సత్సంగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "భగవంతుడిపై ప్రేమా విశ్వాసం ఉంచి ముందుకు సాగాలని అన్నారు. అప్పుడే నిజమైన భక్తుడు అవుతాడు" అని పేర్కొన్నారు. భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, నాయకులు డాక్టర్ ఆనంద్, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, కిరణ్, ఆశ్రమ నిర్వాహకులు యాదా కిషన్, భాషయ్య, శంకర్, రాములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ గ్రామంలో

## శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): ఈరోజు అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవంలో శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరాంజనేయులు, సాయి యాదవ్, గ్రామ పెద్దలు, మన్నె రాములు ముదిరాజ్, నరసింహ ముదిరాజ్,రాజు ముదిరాజ్,అబ్బు గారి బాలరాజ్ ముదిరాజ్,సాయి అన్న గారి యాదగిరి ముదిరాజ్,గండిగూడ పరిగిసత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ జిల్లా, చేవెళ్లలోని తంగడ్ పల్లి గ్రామంలో ఎసిఐసి సిబిఐటి ఇన్నోవేటర్స్ కమ్యూనిటీ ఔట్ రీచ్



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్యభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లోని అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ (ఏసీఐసీ)కి చెందిన గ్రాస్రూట్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ ప్రోగ్రాం (గ్రిప్) కోహోర్ట్-2 ఇన్నోవేటర్లు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడ్పల్లి గ్రామంలో పరివర్తన కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సృజనాత్మకత మరియు వ్యవస్థాపకతను పెంపొందించడానికి భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా ఎసిఐసి సిబిఐటి మద్దతు ఇస్తుంది. గ్రిప్ కోహోర్ట్ అనేది పరిశోధన, సహకారం మరియు ప్రభావవంతమైన కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంపై దృష్టి సారించే ఒక చొరవ. స్థానిక సమాజంతో నిమగ్నం కావడం, వారి సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి స్థిరమైన పరిష్కారాలను అన్వేషించడం ఈ చొరవ లక్ష్యం.ఈ సందర్శన ఆవిష్కర్తలకు కనువిందు చేసే అనుభవాన్ని అందించింది, గ్రామస్థులు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యక్షంగా చూపించింది. వైద్యం కోసం వికారాబాద్, పటాన్ చెరు ప్రాంతాలకు గ్రామస్థులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర సందర్భాల్లో, వారు స్వతంత్రంగా రవాణాను ఏర్పాటు చేయాలి, దీని ఫలితంగా తరచుగా ఆలస్యం మరియు ఆర్థిక భారాలు ఏర్పడతాయి.గ్రామస్తుల స్థితిస్థాపకత మరియు వారి పరిస్థితులను అంగీకరించడం ఒక ముఖ్యమైన పరిశీలన. పత్తి విత్తనాలను కోసే శారీరక శ్రమ వంటి రోజువారీ కష్టాలను చాలా మంది భరించారు, ఇది తరచుగా కోతలు మరియు గాయాలకు కారణమవుతుంది. బాధ అనేది వారికి నిత్యకృత్యంగా మారింది, అయినప్పటికీ వారు అచంచలమైన సంకల్పంతో తమ శ్రమతో కూడిన పనిని కొనసాగిస్తున్నారు.గ్రామీణ సమాజాలకు సేవ చేయడానికి అంకితభావం కలిగిన వైద్య నిపుణుల అవసరాన్ని వ్యక్తం చేస్తూ కోహోర్ట్ నుండి ఒక ఆరోగ్య సంరక్షణ నిపుణుడు ఈ సందర్శనపై ప్రతిబింబించారు. "ప్రతి ఆరోగ్య సంరక్షణ నిపుణుడు పెద్ద ఆసుపత్రులు మరియు నగరాలలో పనిచేయాలని కలలు కంటాడు, కాని మాకు కావలసింది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేనివారికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు. వారికి కొత్త టెక్నిక్స్, సొల్యూషన్స్ పరిచయం చేయడం వల్ల వారి జీవితాలు బాగుపడతాయి.ఆరోగ్య సంరక్షణతో పాటు, ఆర్థిక పరిమితులు కూడా గ్రామీణులపై తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. స్థానిక మార్కెట్ వారి వ్యవసాయ ఉత్పత్తులపై భారీ పన్నులు విధిస్తుంది, ఇది వారి ఆదాయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ ఆర్థిక ఒత్తిడి, తగినంత మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల వారు పేదరికం చక్రం నుండి బయటపడటం కష్టమవుతుంది.ఇన్ని సవాళ్లు ఎదురైనా గ్రామస్తులు ఇప్పటికీ మార్పు కోసం ఎదురు చూస్తున్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, సుస్థిర అభివృద్ధిని పెంపొందించడంలో ఛేంజ్ మేకర్లుగా తమ పాత్రను ఆవిష్కర్తలు గుర్తించారు. "ఈ సందర్శన ప్రపంచాన్ని చూడటానికి మరియు ఉపరితలానికి అతీతంగా మరియు ప్రజల జీవితాల ముడి వాస్తవాలను చూడటానికి మాకు ఒక కొత్త లెన్సు ఇచ్చింది. గ్రామస్తులు నమ్మకంతో, నిజాయితీతో మాతో మాట్లాడారు, వారి కష్టాలను మాత్రమే కాకుండా వారి స్థితిస్థాపకతను కూడా వెల్లడించారు. ఈ అవగాహనను కార్యాచరణ పరిష్కారాలుగా మార్చడం ఇప్పుడు మా బాధ్యత" అని పాల్గొన్న వారిలో ఒకరు పంచుకున్నారు.గ్రిప్ కోహోర్ట్ 2 ఇన్నోవేటర్స్ గ్రామస్తులతో వారి సంభాషణల నుండి పొందిన సమస్యా ప్రకటనలను మెరుగుపరచాలని మరియు వాటిని పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలపై పనిచేయాలని యోచిస్తోంది. ఈ ఔట్ రీచ్ కార్యక్రమం కేవలం సమస్యలను అర్థం చేసుకోవడం మాత్రమే కాదు, మార్పు కోసం ఎదురు చూస్తున్న వారికి ఒక ఆశాదీపంగా మారడం.ఈ చొరవ ఒక పెద్ద ఉద్యమానికి ఆరంభం మాత్రమే. తెలంగాణ మరియు భారతదేశం అంతటా అనేక గ్రామాలు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి, మరియు నిరంతర నిబద్ధతతో, ఆవిష్కర్తలు తమ పరిధిని విస్తరించడం, వినడం, అర్థం చేసుకోవడం మరియు ప్రభావవంతమైన పరిష్కారాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ముందుకు సాగే ప్రయాణం విస్తృతమైనది, కానీ సహకారం మరియు సృజనాత్మకతతో, నిజమైన పరివర్తన అందుబాటులో ఉంది.

# 'క్యాన్సర్ మీద పరిశోధన" పై అతిథి ఉపన్యాసం




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని బయోటెక్నాలజీ విభాగం, బయోటెక్నాలజీ అండ్ బయో ఇంజినీరింగ్ క్లబ్ సహకారంతో "క్యాన్సర్ సంరక్షణను పునర్నిర్వచించడం: పరిశోధన మరియు ఆవిష్కరణల భవిష్యత్తు" అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించింది. ". క్యాన్సర్ సంరక్షణ గురించి అవగాహన పెంచడం, ముందస్తుగా గుర్తించడం, అత్యాధునిక చికిత్సా వ్యూహాలు మరియు ఆంకాలజీ భవిష్యత్తును రూపొందించడంలో శాస్త్రీయ పరిశోధనల పాత్రపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఆకర్షణీయమైన చర్చలు మరియు నిపుణుల అంతర్దృష్టుల ద్వారా, సెషన్ సమాజంలో చురుకైన క్యాన్సర్ నివారణ మరియు సంరక్షణను ప్రోత్సహించింది.ఈ సెషన్లో హైదరాబాద్లోని కాంటినెంటల్ హాస్పిటల్స్లోని కన్సల్టెంట్ మెడికల్ మరియు హేమాటో ఆంకాలజిస్ట్, , డాక్టర్ బండ రవితేజ కీలకోపన్యాసం చేశారు, క్యాన్సర్ రిస్క్ను తగ్గించడంలో జన్యుశాస్త్రం మరియు జీవనశైలి యొక్క ప్రాముఖ్యత మరియు క్యాన్సర్ పరిశోధనలో పురోగతిపై లోతైన అంతర్దృష్టిని అందించారు. చికిత్స ఫలితాలను మెరుగుపరచడంలో ప్రారంభ రోగనిర్ధారణ యొక్క కీలక పాత్ర. విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకుగా పాల్గొన్న ఇంటరాక్టివ్ %ుడూ% సెషన్తో ఉపన్యాసం అత్యంత ఆకర్షణీయంగా ఉంది.క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా ఉంది, ప్రతి సంవత్సరం మిలియన్ల మంది నిర్ధారణ. చికిత్సలో పురోగతి ఉన్నప్పటికీ, మనుగడ రేటును మెరుగుపరచడంలో ముందస్తుగా గుర్తించడం కీలకం. ప్రపంచ క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో జీవనశైలి మార్పులు, సాధారణ స్క్రీనింగ్లు మరియు అవగాహన కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి సెషన్లు పరిశోధన మరియు ప్రజల అవగాహన మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, నివారణ చర్యలు తీసుకోవడానికి వ్యక్తులను శక్తివంతం చేస్తాయి.ఉపన్యాసం తరువాత, క్యాన్సర్పై సమిష్టి కార్యాచరణ సందేశాన్ని బలోపేతం చేయడానికి క్యాన్సర్ అవగాహన నడకను నిర్వహించారు. పాల్గొనేవారు సంఘీభావంగా, బ్యానర్లను పట్టుకుని, "అడుగుల వారీగా, మైలుకు మైలు, చిరునవ్వుతో క్యాన్సర్ను ఓడిద్దాం" అనే నినాదాన్ని వినిపించారు. ఈ చొరవ విద్యార్థులు మరియు అధ్యాపకుల అవగాహనను పెంపొందించడం మరియు ముందస్తుగా గుర్తించడం మరియు నివారణ కోసం సూచించే నిబద్ధతకు ప్రతీక.సిబిఐటి ప్రొఫెసర్ మరియు ప్రిన్సిపాల్ సి.వి.నరసింహులు, గణిత విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం. గణేశ్వర్ రెడ్డి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రాధా కృష్ణ ప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ లింగారెడ్డిలను ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఈవెంట్ను విజయవంతం చేయడంలో వారి అమూల్యమైన సహకారం అందించినందుకు స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్. బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వై.రాజశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం విజయవంతం కావడంలో వారి నాయకత్వం కీలక పాత్ర పోషించింది. క్యాన్సర్ సంరక్షణలో అవగాహన, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల కళాశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తూ క్లబ్ ప్రెసిడెంట్లు కీర్తికా షణ్ముగ సుందర్ మరియు శ్రీకాంత్ ముత్యాల, క్లబ్ సభ్యులందరితో పాటు, వారి ఖచ్చితమైన ప్రణాళిక మరియు అమలుకు ప్రత్యేక ప్రశంసలు.ఈ ఈవెంట్కు విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకుల నుండి అధిక స్పందన లభించింది, బయోటెక్నాలజీ విభాగం డాక్టర్ బండ రవితేజ యొక్క అమూల్యమైన అంతర్దృష్టులకు మరియు ఉత్సాహంగా పాల్గొన్నందుకు హాజరైన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పం

## శ్రీ స్వామీజీ చేతుల మీదుగా శ్రీశైల మల్లన్న పాట ఆవిష్కరణ.

## మీసాల రామన్నను అభినందించిన ఆదిత్య పర శ్రీ స్వామీజీ.




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్( శుభోదయం న్యూస్) : నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రంలో శివ కళ్యాణం సందర్భంగా, శివ స్వాముల సమక్షంలో, శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ చేతుల మీదుగా ఎవరడిగినారయ్య ఈ జీవితాలను శ్రీశైల మల్లన్న అనే పాటను ఆవిష్కరించడం జరిగిందని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న తెలిపారు. గతంలో అక్షయ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రంలో ముగ్గురమాలుగా వెలిసిన అమ్మవార్లపై చాలా అద్భుతంగా పాటలు రికార్డు చేయడం చాలా సంతోషమని ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మీసాల రామాన్న ను అభినందించారు. మీసాల రామన్న మాట్లాడుతూ... ఆదిత్య పరా శ్రీ స్వామీజీ ఆశీస్సులతో మొట్టమొదటిసారిగా శివమాలవేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా నాయకులు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీపై కేసు ..



న్యూఢిల్లీ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసిసి)ని ఉల్లంఘించారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీపై కేసు నమోదైంది. వివిధ సెక్షన్ల కింద గోవింద్‌పురి పోలీస్‌స్టేషన్‌లో అతిషీపై కేసు నమోదు చేశామని ఢిల్లీ పోలీసులు మంగళవారం తెలిపారు. ఫతేసింగ్ మార్గ్‌లో అతిషి 50-70 మంది మద్దతుదారులతో, 10 వాహనాలతో ఉన్నారని, ఎంసిసి నిబంధనల ప్రకారం .. ఖాళీ చేయాలని ఆదేశించినా వినిపించుకోలేదని, ఓ అధికారిని విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని పోలీసులు తెలిపారు. అతిషీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ నియోజకవర్గం నుండి బరిలోకి దిగారు. బిజెపి అభ్యర్థి రమేష్ బిదూరీ, ఆయన కుటుంబసభ్యులు బహిరంగంగా గూండాయిజానికి పాల్పడుతున్నా ఈసి పట్టించుకోవడం లేదని అతిషీ సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ (ఈసి) తీరు ఆశ్చర్యం కలిగిస్తోందని, రమేష్ బిదూరీ బహిరంగంగా ఎంసిసిని ఉల్లంఘించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పోలీసులకు, ఇసిఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తిరిగి తనపై కేసు నమోదు చేశారని మండిపడ్డారు. ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నాశనం చేస్తున్నారని అన్నారు. బిజెపి గూండాయిజంపై ఫిర్యాదు చేయడంతో ఈసి ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీపై కేసు నమోదు చేసిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ మండిపడ్డారు.

## అమెరికా టారిఫ్‌లపై ధీటుగా స్పందించిన చైనా



బీజింగ్ : అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

## అమెరికాపై ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలి

### డబ్ల్యుహెచ్ఓ నుండి వైదొలగడంపై చీఫ్ విజ్ఞప్తి




జెనీవా : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నుండి వైదొలగాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలని డబ్ల్యుహెచ్ఓ చీఫ్ డాక్టర్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ ప్రపంచ నేతలను కోరారు. గత వారం ప్రపంచ దేశాల దౌత్యవేత్తలతో జరిపిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డబ్ల్యుహెచ్ఓకు అతిపెద్ద మొత్తంలో నిధులు అందించే అమెరికా బయటకు వెళ్ళిపోవడం వల్ల తలెత్తే పరిస్థితులను ఎలా సద్దుబాటు చేస్తారో వివరించాలంటూ పలు దేశాలు గత బుధవారం నాటి కీలక బడ్జెట్ సమావేశంలో డబ్ల్యుహెచ్ఓను కోరాయి. ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా వుంది. సాధ్యమైనంత త్వరలో మనం ఆ పరిస్థితులను నివారించాలని జర్మనీ దౌత్యవేత్త బిజోర్న్ కమెల్ హెచ్చరించారు. 2024-25 సంవత్సరానికి డబ్ల్యుహెచ్ఓకు అమెరికానే అతిపెద్ద విరాళాలు అందించే దేశంగా వుంది. 690కోట్ల డాలర్ల డబ్ల్యుహెచ్ఓ బడ్జెట్‌లో 98.8 బిలియన్లు అంటే దాదాపు 14శాతం అమెరికానే అందిస్తోంది. తాజాగా అమెరికా నిర్ణయం వల్ల డబ్ల్యుహెచ్ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలు ప్రమాదంలో పడనున్నాయి. ఆనాటి బడ్జెట్ సమావేశంలో డబ్ల్యుహెచ్ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలను పరిశీలించినట్లైతే అమెరికా నగదుపైనే భారీగా ఆధారపడినట్లు తెలుస్తోంది. డబ్ల్యుహెచ్ఓ యూరప్ కార్యాలయంలోని కార్యకలాపాల్లో 80శాతానికి పైగా కార్యకలాపాలు అమెరికా విరాళాలపైనే ఆధారపడ్డాయి. దాదాపు 40శాతం అత్యవసర కార్యకలాపాలకు అమెరికా నిధులే అందుతాయి. తాజా చర్యల వల్ల మధ్య ప్రాచ్యం, ఉక్రెయిన్, సూడాన్‌ల్లో అత్యవసర ప్రతిస్పందనా చర్యలు ప్రమాదంలో పడతాయని ఆ బడ్జెట్ డాక్యుమెంట్ హెచ్చరించింది. యూరప్‌లో డబ్ల్యుహెచ్ఓ చేపట్టే క్షయవ్యాధి నివారణా కార్యకలాపాల్లో 95శాతం అమెరికా నిధులతోనే జరుగుతాయి.

## మిగిలినవి అమృత స్నానాలు కాదు.. కారణమిదే



మహా కుంభమేళాలోని మూడవ, చివరి అమృత స్నానం వసంత పంచమి(ఫిబ్రవరి 3) నాడు ప్రశాంతంగా ముగిసింది. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26న ముగుస్తుంది. ఈ సమయంలో మూడు ప్రముఖ రోజులలో అమృత స్నానాలు జరిగాయి. ఇంకో రెండు పుణ్యస్నానాలు కూడా ఉన్నాయి. అయితే పండితులు వాటిని అమృత స్నానాలుగా పరిగణించరు. మాఘ పూర్ణిమ(ఫిబ్రవరి 12), మహాశివరాత్రి(ఫిబ్రవరి 26) రోజులలో కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. అయితే ఈ స్నానాల సమయంలో అమృత ఘడియలు లేవని చెబుతారు. మొఘలుల కాలం నుండి నాగ సాధువులకు ప్రత్యేక గౌరవం ఇస్తూ, వారికి ప్రత్యేక రాజ స్నానాల హోదాను కల్పించారు. ఆది శంకరాచార్యులు ధర్మ సంరక్షకునిగా నాగ సాధువుల బృందాన్ని ఏర్పాటు చేశారు. నాగ సాధువులకు మొదట స్నానం చేసే హోదాను కూడా శంకరాచార్యులే కల్పించారని చెబుతారు. నాగ సాధువులు వసంత పంచమి నాడు అమృత స్నానం చేశాక వారి నివాసస్థానాలకు వెళ్లిపోతారు. అమృత స్నానాల నిర్ణయం వెనుక మరో కారణం కూడా ఉంది. సూర్యుడు మకర రాశిలో.. బృహస్పతి వృషభరాశిలో ఉన్నప్పుడు మాత్రమే రాజ స్నానాలు చేస్తారు. వీటినే అమృత స్నానాలు అని కూడా ఉంటారు. మాఘ పూర్ణిమ నాడు, బృహస్పతి వృషభరాశిలో ఉంటాడు. సూర్యుడు కుంభరాశిలోకి ప్రవేశిస్తాడు. అదేవిధంగా శివరాత్రి రోజున కూడా సూర్యుడు కుంభ రాశిలోనే ఉంటాడు. ఫలితంగా అది పవిత్ర స్నానం అవుతుంది. కానీ దానికి అమృత స్నానం అనే స్థితి లభించదు.

# మోసపూరిత బడ్జెట్



నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి దేశప్రజల ముందు వంచనా శిల్ప విన్యాసాన్ని ప్రదర్శించింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26వ ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో ప్రజలను మభ్య పరిచే మాటలే ఎక్కువ! వరుసగా ఎనిమిది సంవత్సరాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్న నిర్మలా సీతారామన్ అన్ని బడ్జెట్‌లలోనూ సామాన్యులను విస్మరించారు. తాజా బడ్జెట్‌లోనూ అదే ఒరవడి కొనసాగించి, మహా సంపన్నుల పట్ల మహా విధేయతను ప్రదర్శించారు. దేశంలోని మౌలిక సమస్యలను పూర్తిగా మరచిపోయిన తాజా బడ్జెట్ కార్పొరేట్ల చుట్టూ ప్రదక్షిణ చేసింది. ప్రైవేటీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారి విధానాలకు మరింతగా ఊతమిచ్చే ప్రతిపాదనలతో బడ్జెట్ పత్రాలు నిండిపోయాయి. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడాన్ని కేంద్ర పాలకులు ఘనంగా చెప్పుకుంటున్నారు. అయితే, దీనివల్ల లబ్ధి పొందే ప్రజానీకం దేశ వ్యాప్తంగా ఒక్క శాతం కూడా లేరన్న విషయాన్ని వారు దాచిపెడుతున్నారు. పైగా కార్పొరేట్లకు ఇచ్చిన రాయితీలతో పోల్చుకుంటే ఇది సముద్రంలో నీటిబొట్టంత కూడా లేకపోవడం గమనార్హం. దశాబ్ధకాలంగా దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు ,అసమానతలు, పేదరికం భారీగా పెరిగాయి. పొదుపు రేట్లు నేల చూపులు చూస్తున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులతో పాటు, ప్రైవేటు పెట్టుబడులు కూడా కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను తెగనమ్ముతున్నా ఆర్థిక వ్యవస్థ నానాటికీ తీసికట్టుగానే మారుతోంది. ఈ కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో కేంద్ర బడ్జెట్ పూర్తిగా విఫలమైంది. అదే సమయంలో జాతీయ దృక్పథం ఏమాత్రం లేకుండా సంకుచిత రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ సాగింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తావనే బడ్జెట్‌లో కనపడకపోవడం, త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు పథకాల వరద పారించడం దీనికి నిదర్శనం. వందశాతం విదేశీపెట్టుబడులను అనుమతించడం బీమా రంగంలో విదేశీ గుత్తపెట్టుబడిదారి సంస్థల ఆధిపత్యానికి దారి తీయనుంది. మౌలిక వసతుల కల్పన పేరుతో రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేల వంటి కీలక సదుపాయాలను కార్పొరేట్లకు అప్పగించనున్నారు. రానున్న ఐదేళ్లకాలంలో ఈ పిపిపి ప్రాజెక్టుల విలువ 10 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అదే సమయంలో కీలకమైన వ్యవసాయ రంగానికి ఎటువంటి ఎటువంటి ఉపశమనమూ దక్కలేదు. రైతాంగం ఏళ్లతరబడి ఆందోళనలు చేస్తున్నా కనీస మద్దతు ధర అంశాన్ని పట్టించుకోలేదు. రుణ ఉపశమనంతో సహా ఇతర రాయితీలు లేవు.వంద జిల్లాలకు ప్రకటించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకోవాల్సిఉంది. 2017 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగానే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మాటను మళ్లీ చెప్పారు. ఎరువులు, ఆహార,సబ్సిడీలు, పంటలబీమాకు కోతపడింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధులు పెంచలేదు. కార్మికులు, యువత, మహిళలు, పిల్లలు, ఇతర అణగారిన వర్గాలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. వీరందరి జీవనస్థితిగతులు మెరుగుపరచకుండా, కొనుగోలుశక్తి పెంచకుండా వృద్ధి లక్ష్యాలను సాధించడం, దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యం కాదన్న ఆర్థికవేత్తల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇక, ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసింది. విభజనతో కుదేలైన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించే విషయాన్ని ఎప్పుడో పక్కనపెట్టేశారు. ఇతరత్రా విభజన హామీల అమలు అంశాన్ని కూడా పట్టించుకోవడం లేదు. కీలకమైన రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటి అంశాలు బడ్జెట్‌లో కనీసం ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. ఉడప ఉక్కు పరిశ్రమది ఇదే దుస్థితి. ఈ తరహా నిర్లక్ష్యాన్ని బిజెపికి కొమ్ము కాస్తున్న టిడిపి, జనసేనలు సమర్థించుకోవచ్చు. ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి నోరు విప్పకపోవచ్చు. కానీ, రాష్ట్ర ప్రజలు ఆగ్రహించకమానరు. ధరలు, నిరుద్యోగం, ఆకలిని పెంచి, ప్రైవేటీకరణ అజెండాను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్న కేంద్ర బడ్జెట్‌పై నిరసన వ్యక్తం కావడం సహజం.

# వలసదార్లకు దిన దిన గండం

### డాలర్‌డ్రీమ్స్ వేటలో అక్రమ వలసదారులకు అవమానాలు

### తక్కువ వేతనంతో అనధికారిక పనులు

### పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు అష్టకష్టాలు




అమెరికా.. ప్రపంచంలోని చాలా దేశాల ప్రజల్లాగే భారతీయులకూ ఓ కలల ప్రపంచం. ఆ డాలర్ డ్రీమ్స్‌ను సాకారం చేసుకోవడానికి, కుటుంబం, పిల్లలకు అందమైన భవిష్యత్ ఇవ్వడానికి ఎంతటి రిస్క్ అయినా తీసుకుంటున్నారు. ఒక్కోసారి ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నా అమెరికాకు వెళ్లే విషయంలో మాత్రం వెనకడుగువేయట్లేరు. ఇలా ఎలాగోలా చట్టవిరుద్ధంగా వెళ్లి అక్కడ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? ఎలాంటి అవమానాలు పడుతున్నారు? డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా అమెరికా గడ్డపై అడుగుపెట్టిన వలసదారులు అమెరికాలో అనధికారిక పనులు చేసేందుకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ ఉద్యోగాలేవీ రికార్డుల్లో ఉండవు. రికార్డులో ఉండాలంటే.. వీసాలు, వర్క్ పర్మిట్లు కావాలి. ఉదాహరణకు అమెరికన్లు చేయడానికి ఇష్టపడని ఉద్యోగాలన్నమాట. దక్షిణ కాలిఫోర్నియాలోని పొలాల్లో పని ఇందులో ఒకటి. ఎక్కువ సమయం, శ్రమతో కూడుకున్న పని అయినప్పటికీ వేరే పని దొరక్క దక్షిణ అమెరికా దేశాల నుంచి వచ్చిన అక్రమ వలసదారులు ఇలాంటి పనులు చేస్తున్నారు. చట్టవిరుద్ధంగా వెళ్లిన మన భారతీయులు ఎక్కువగా గ్యాస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాల్లో పనిచేస్తున్నారు. నిర్మాణ రంగంలో కార్మికులుగా, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు చేస్తున్నారు.

అనుక్షణం భయం.. భయం

ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్‌కు అక్రమంగా వలస వచ్చిన ఒక భారతీయుడు ఉదయం 6 గంటలకే గ్యాస్‌స్టేషన్‌లో పనిలో నిమగ్నమవుతాడు. రాత్రిదాకా ఒళ్లు హూనమయ్యేలా పనిచేసి బయటి తిండి తిని తన బంధువుల ఇంట్లో బేస్‌మెంట్‌లో నిద్రపోతాడు. ఇందులో కష్టమేముందని దూరం నుంచి చూసిన వాళ్లకు అనిపించొచ్చు. కానీ పని చేసినంత సేపు ఇలాంటి వారి జీవితాల్లో అంతకుమించిన నరకయాతన ఉంటుంది. రిజిస్టర్డ్ వర్క్‌ప్లేస్‌లో పనిచేయలేరు. ఎలాంటి అధికారిక శిక్షణ పొందే అర్హత ఉండదు. డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పటికీ రాదు. డ్రైవింగ్ చేయలేరు. సైకిల్ తొక్కుతూ వెళ్లాల్సిందే. అది కూడా అక్కడి అధికారులకు అనుమానం వస్తే పట్టుబడతానేమోనని భయం వెంటాడుతుంది. నిరంతరం మనసులో ఏదో భయం. ఏ క్షణంలోనైనా ఏం జరుగుతుందోనన్న ఆందోళన. వస్తువులు పోయినా, ఎవరితోనైనా గొడవ జరిగినా, తననెవరైనా కొట్టినా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకూ వెళ్లలేరు. పట్టుబడితే వారికే రిస్క్. అందుకే ఏం జరిగినా భరించాల్సిందే. ఇంత శ్రమ ఎందుకూ అంటే.. స్వదేశంలో మధ్య తరగతి జీవితం గడుపుతున్న తన కుటుంబానికి మంచి జీవితం ఇవ్వాలనే తపన. కుటుంబాన్ని అమెరికాకు తీసుకురావాలి. అందుకు సరిపడా సంపాదించాలి. లీగల్ రెసిడెంట్‌గా అనుమతి పొందేందుకు లాయర్‌కు పెట్టుకునేంత సంపాదించాలి. ఇలా ఎన్నో ఆశలు. అమెరికన్ అధికారుల నుంచి తప్పించుకోవడం కత్తిమీద సాము. అలాంటిది ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నుంచి రోజూ ఏదో ఒక విధంగా తప్పించుకోవడం వారికి సర్వసాధారణమైపోతుంది.

తోటి భారతీయుల సాయంతో..

అక్రమ వలసదారుల జీవితాల్లో అక్కడి తమలాంటి వాళ్ల సమూహం పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. అక్రమ వలసదారులు కనీసం సిమ్ కార్డు పొందలేరు. బంధువులు ఇచ్చిన సిమ్ కార్డులను ఉపయోగించి స్వదేశంలోని కుటుంబంతో మాట్లాడతారు. బ్యాంకు ఖాతా పొందే అవకాశమే లేదు. సెప్టెంబర్ 11న 9/11 వైమానిక దాడుల తర్వాత అమెరికాలో అన్ని నిబంధనలు కఠినం చేశారు. అందులోభాగంగా బ్యాంకింగ్ నియమాలూ మారాయి. అందుకే స్థానిక యజమానులు అక్రమ వలసదారులకు పనికి వేతనాన్ని కేవలం నగదు రూపంలోనే చెల్లిస్తారు. అదనపు ఆదాయం కోసం, తెలిసినవారి తోటల్లో పనిచేయడం, ఇళ్ల గోడలకు పెయింటింగ్ వేయడం, ఇతర పనులలో సహాయం చేస్తూ ఇంకాస్త డబ్బు సంపాదిస్తారు. అక్రమవలసదారులు అనారోగ్య సమయాల్లో ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. సాధారణంగా అమెరికా ఆసుపత్రులు చట్టవిరుద్ధమైన నివాసితులకు చికిత్సను నిరాకరించవు. కానీ డాక్యుమెంట్లు లేకపోవడం వల్ల ఆస్పత్రుల వద్ద వైద్యం కాస్త కష్టంగా ఉంటుంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా అక్కడి చట్టబద్ధ భారతీయ వైద్యులను వీళ్లంతా ఆశ్రయిస్తారు. చవకగా వైద్య చికిత్సలు పొందుతారు. హెచ్-1బీ వీసాలు, గ్రీన్‌కార్డు సంపాదించిన భారతీయుల సహాయంతో ఆన్‌లైన్ ద్వారా స్వదేశానికి డబ్బులు పంపుతున్నారు.

జీవితాలనే

పణంగా పెట్టి... చాలా మంది డాక్టర్లు, నర్సులు, లాయర్లు ఇక్కడికి వచ్చి కూలీలుగా పనిచేసి డాక్యుమెంట్లు తయారు చేయించుకున్నారు. ఇలా రకరకాల పనులు చేసి.. డబ్బు సంపాదించి అనుమతి పొందిన వారు చాలా మంది తమ కుటుంబాలను కూడా అమెరికాకు తీసుకొచ్చారు. అమెరికాలోని ప్రభుత్వ పాఠశాలలు డాక్యుమెంటేషన్ అడగవు. దీంతో ఇప్పటివరకు వారి పిల్లలను తీసుకురావడం సులభమైంది. కొందరు అమెరికా వచ్చాక పిల్లలకు జన్మనివ్వడంతో వారు అమెరికా పౌరులుగా మారిపోయారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ట్రంప్ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తొలిరోజే జన్మతః పౌరసత్వాన్ని రద్దుచేస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకంచేయడం తెల్సిందే. ఈ ఉత్తర్వులపై సియాటెల్ ఫెడరల్ కోర్టు స్టే విధించింది. ట్రంప్ ప్రభుత్వ బెదిరింపులు డాక్యుమెంట్లు లేని వలసదారులను అమెరికా చేరుకోకుండా ఆపలేకపోతున్నాయి. ఎన్ని భయాలున్నప్పటికీ అమెరికన్ డ్రీమ్ ప్రయత్నాలను ఆపడం లేదు. కలను నిజం చేసుకోవడానికి జీవితాలనే పణంగా పెడుతున్నారు.

డాక్యుమెంట్లు లేకుండా ఎట్లా వెళ్తున్నారు?

కొందరు భారతీయులు చట్టవిరుద్ధంగా అమెరికాకు వలస వెళ్లడానికి కొన్ని అక్రమ విధానాలను అవలంభిస్తున్నారు. పర్యాటక లేదా తాత్కాలిక వీసాలపై అమెరికాకు వస్తారు. ఆ వీసా గడువు ముగిసినా భారత్‌కు తిరిగిరారు. తప్పించుకు తిరుగుతారు. ఇక భూమార్గంలో వేర్వేరు దేశాలు దాటి వస్తూ చిట్టచివరకు అమెరికా గడ్డపై కాలుమోపుతారు. 'డంకీ'రూట్‌గా దీనికి పేరు. సరిహద్దులు దాటించేసే ఏజెన్సీలకు దాదాపు 1 లక్ష డాలర్లకు పైగా చెల్లించాల్సి ఉంటుంది. సరైన విద్యార్హతలు, ఇంగ్లిష్ ప్రావీణ్యం లేని కారణంగా అమెరికా వీసా పొందలేని భారతీయులు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఇంకొందరు తొలుత అమెరికా పొరుగున్న ఉన్న కెనడాకు వచ్చి అక్కడ 76 రోజుల విజిటర్ వీసా సంపాదించి అలా అమెరికాకు వచ్చి ఇక అక్కడే తిష్టవేస్తారు. వలసదారులు సాల్వడార్, నికరాగ్వాల గుండా కూడా అమెరికాలోకి ప్రవేశిస్తున్నారు. ఇలా వేర్వేరు అక్రమ విధానాలను అవలంభించి ఇప్పటిదాకా 7,25,000 మంది అమెరికాకు చేరుకున్నట్లు తెలుస్తోంది. 2024 ప్యూ రీసెర్చ్ నివేదిక ప్రకారం అమెరికాలో డాక్యుమెంట్లు లేకుండా వచ్చిన అక్రమ వలసదారుల్లో భారతీయులు మూడో స్థానంలో ఉన్నారు.

# అగ్రరాజ్యపు వాణిజ్య యుద్ధం



అగ్రరాజ్యం కొత్త యుద్ధానికి తెర తీసింది. అయితే, ఇది ఆయుధాలతో కూడిన యుద్ధం కాదు... ఆర్థికపరమైన యుద్ధం. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను ఉపయోగిస్తూ... కెనడా, మెక్సికోల నుంచి దిగుమతులపై 25 శాతం మేర, అలాగే చైనా నుంచి దిగుమతులపై ఇప్పటికే ఉన్న భారానికి అదనంగా మరో 10 శాతం మేర సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కెనడా నుంచి దిగుమతి చేసుకొనే చమురు, సహజ వాయువుపై మాత్రం 10 శాతం వడ్డింపుతో సరి పెట్టారు. ఇది అమెరికాకూ, దాని అతి పెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాలు మూడింటికీ మధ్య వాణిజ్య యుద్ధాల శకానికి శ్రీకారం చుట్టింది. చైనాను పక్కనబెట్టినా, సాక్షాత్తూ పొరుగుదేశాలపైనే ట్రంప్ ఇలా ఆర్థికంగా కత్తి దూయడం విడ్డూరమే. అదేమంటే... పెరుగుతున్న నేరాలనూ, డ్రగ్స్ సరఫరానూ అడ్డుకోవడానికే ఈ చర్య అంటూ సమర్థించుకోవడం మరీ విచిత్రం. ఈ సంచలనాత్మక చర్యకు ప్రతిచర్యగా మెక్సికో సైతం ఎదురు సుంకాలు వేయగా, త్వరలో జాతీయ ఎన్నికలున్న కెనడా కూడా అమెరికాకు దీటుగా 25 శాతం సుంకాల వడ్డింపుతో ఎదురుదాడికి దిగింది. అమెరికా తప్పుడు విధానాలపై ప్రపంచ వాణిజ్య సంస్థలో కేసు వేయనున్నట్టు చైనా ప్రకటించింది. కడపటి వార్తలు అందుతున్న సమయానికి అమెరికా %-% మెక్సికోల మధ్య మాత్రం సయోధ్య కుదురుతోందనీ, ఆ దేశంపై సుంకాలను అమెరికా నెల రోజులు వాయిదా వేసిందనీ సమాచారం. ఆ మాట ఏమైనా, విశ్వవేదికపై ట్రంప్ ఆరంభించిన వాణిజ్య పోరు రసకందాయంలో పడింది. ఇప్పటికే పరాయి దేశాలకు 36 లక్షల కోట్ల డాలర్ల మేర అప్పులున్న అగ్రరాజ్యం వాటి నుంచి బయటపడేందుకు సుంకాలు పెంచినట్టనిపిస్తున్నా, ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు స్వయంకృత గాయమే. పెరిగిన సుంకాలతో అమెరికాకు సరఫరా తగ్గి, సరుకుల ధరలు పెరిగి, సామాన్యులపై భారం పడుతుంది. ఈ సుంకాల వల్ల ఈ ఏడాది అమెరికాలో ద్రవ్యోల్బణం ఇప్పు దున్న 2.9 శాతం నుంచి మరో అర శాతం దాకా పెరుగుతుందట. ఇక, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 1.5 శాతం మేర పడిపోతుందని విశ్లేషణ. సగటు అమెరికన్ కుటుంబంపై ఏటా వెయ్యి నుంచి 1200 డాలర్ల మేర భారం పడుతుందని లెక్క. మొత్తం మీద అక్రమ వలసలు, ఫెంటానిల్ తరహా మందుల లాంటి ప్రధాన సమస్యలపై ట్రంప్ దృష్టి పెట్టడం బానే ఉన్నా, దిగుమతి సుంకాలు పెంచడమనే తప్పుడు విధానం వల్ల అమెరికన్లకే నష్టమనే భావన ఉంది. సరుకుల ధరలు తగ్గిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ట్రంప్ తీరా అందుకు వ్యతిరిక్తంగా వ్యవహరిస్తున్నా రని ప్రతిపక్ష డెమోక్రాట్లు ధ్వజమెత్తుతున్నారు. గత ట్రంప్ హయాంలోని చైనాతో వాణిజ్య యుద్ధాన్నే తమ పాలనలో కొనసాగించిన డెమోక్రాట్లు ఇప్పుడు భిన్న వైఖరి తీసుకుంటారేమో చూడాలి. ప్రధాన ఆర్థిక వ్యవస్థలపై ఇంతగా సుంకాల విధింపు ఆలోచనను దశాబ్దం క్రితం చేస్తే దాన్ని వెర్రిమొర్రి ఆలోచనగా చూసేవారు. కానీ, ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఆ పనే చేసింది. మెక్సికో, కెనడా, చైనాలతో ఇది ఆగుతుందా, లేక రానున్న రోజుల్లో యూరోపియన్ యూనియన్, భారత్ సహా ఇతర దేశాలపైనా ట్రంప్ ఈ అస్త్రం ప్రయోగిస్తారేమో చూడాలి. నిజానికి, వలసలను ఆపి, అధిక దిగుమతులకు ముకుతాడు వేయాలంటే, తగినంత సమయం వెచ్చించి, విధానపరమైన అంశాలపై లోతుగా దృష్టి పెట్టాలి. వలసజీవుల్ని పెద్దయెత్తున వెనక్కి పంపడంతో అమెరికాలో చౌకగా దొరికే శ్రామికులు తగ్గి, వేతనాలు పెరిగి, ద్రవ్యోల్బణం హెచ్చుతుంది. కానీ, ఎవరు చెప్పినా ఒక పట్టాన వినే ఘటం కాని ట్రంప్ సమస్త వాణిజ్య, ఆర్థికేతర సమస్యలకూ ఈ సుంకాల విధింపే సర్వరోగ నివారిణి అని భావిస్తున్నారు. చమురు మొదలు సరుకుల దాకా ఏవీ పొరుగుదేశాల నుంచి అమెరికాకు అక్కర్లేదని హూంకరిస్తున్నారు కానీ, దిగుమతులేవీ చేసుకోకుండా, సమస్తం స్వదేశంలోనే సిద్ధం చేసుకొని, ఎవరితోనూ ఏ వాణిజ్య సంబంధాలూ అవసరం లేని బంధిత ఆర్థిక వ్యవస్థగా అమెరికాను తీర్చిదిద్దడం సాధ్యమేనా? దేశాల ద్వారాలన్నీ తెరుచుకొని, ప్రపంచమొక కుగ్రామంగా మారిన వర్తమాన కాలంలో ఈ రకమైన విధానంతో మనగలగడం అగ్రరాజ్యానికైనా సరే కుదురుతుందా? ట్రంప్ తాజా చర్యతో ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి, గందరగోళం నెలకొన్నాయి. ప్రపంచమంతటా దీని ప్రకంపనలూ తప్పవు. భారత్ అనేక విడిభాగాల కోసం దిగుమతులపై ఆధారపడినందున మన వస్తూత్పత్తి రంగం పైన, అలాగే డాలర్ బలపడి, విదేశీ మదుపరులు విక్రయాల్ని కొనసాగించడంతో మార్కెట్ పైన ప్రభావం కనిపించనుంది. అలాగే, అమెరికా భారీ సుంకాల బారిన పడ్డ ఆర్థిక వ్యవస్థలు ఇక తమ వస్తువుల్ని ఇతర దేశాల్లో కుమ్మరించాలి గనక భారత పరిశ్రమలకు బెత్తం చూపే ప్రమాదం ఉంది. కాబట్టి, ఇప్పటికైతే సుంకాల విధింపు జాబితాలో మన పేరు లేకున్నా భారత్ తగిన జాగరూకతతో వ్యవహరించాలి. ఈ నెలలోనే అమెరికాలో పర్యటించ నున్న భారత ప్రధాని ఇరుదేశాల బలమైన బంధాన్ని మనకు సానుకూలంగా మలుచుకోవాలి. అయితే, ఒకటి మాత్రం నిజం. కోర్టులు బరిలోకి దిగి, ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధమని తీర్మానిస్తే తప్ప... ప్రజాభిమతంతో గద్దెనెక్కిన ట్రంప్ ఆలోచనలకూ, అనుసరించే విధానాలకూ అడ్డులేదు. కనుక ట్రంప్ మార్కు వ్యవహారశైలికి ఇవాళ్టికి ఇవాళ బ్రేకులు పడవు. అదేసమయంలో దిగుమతి సుంకాల వల్ల అమెరికా సంపద్వంతమై, బలోపేతమవుతుందన్న ఆయన ఆలోచన మాత్రం ఆచరణలో వాస్తవరూపు దాల్చడమూ కష్టమే!